
సాక్షి 24|7

రంగారెడ్డి

బుధవారం 23-8-2017



గుండె చెరువు!

ఆశలన్నీ ఆవిరవుతున్నాయి. జిల్లాలోని చెరువులను చూస్తే గుండె చెరువే అవుతోంది. ఒకప్పుడు నీటితో కళకళలాడుతూ పంటలకు జీవం పోసిన ఆ జలవనరులు ఇప్పుడు నీరులేక కళతప్పాయి. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో అవన్నీ నెర్రెలువారి కనిపిస్తున్నాయి. వర్షం రాక కోసం ఆకాశంకేసి చూస్తున్నాయి.

నీళ్లులేక వెలవెల

- నెర్రెలు వారిన చెరువులు, కుంటలు
- కళతప్పిన వాగులు.. వంకలు
- భారీగా తగ్గిన వర్షపాతం


సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

జలసిరి కనుమరుగైంది. నెర్రెలు విచ్చుకున్న చెరువులు.. వరుణుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నాయి. వాననీటి కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలోని చెరువులకు జలకళ తప్పింది. ఖరీఫ్ సీజన్ దాటిపోతున్నా.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరువులు, కుంటలు బోసిపోయాయి. వరుసగా రెండో ఏడాది కూడా వర్షాభావ పరిస్థితి నెలకొనడంతో ప్రధాన చెరువులు

మిగతా 6వ పేజీలో ▶

సాధారణ వర్షపాతం

జూన్	91.07 మిల్లీమీటర్లు
జూలై	152.08 మిల్లీమీటర్లు
ఆగస్టు	140.07 మిల్లీమీటర్లు





విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి

రైతు బలి

ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయబోయి మృత్యువాత

మంచాల మండలం లోయపల్లిలో ఘటన

వివరాలు 3లో ▶



మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..

సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయ విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి. మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347802 నంబర్‌కు వాట్సప్ చేయండి. మీ పేరు, చిరునామా కూడా పంపండి. ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.

మినీ FOCUS

13లో ▶

కళతప్పిన 'సాగరం'

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగునీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలా శయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థ సాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది.

రంగారెడ్డి | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

సహజసిద్ధం.. వర్ణరంజితం!

ప్రకృతిసిద్ధ రంగులతో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్న హోంసైన్స్ విద్యార్థులు

- గత ఏడాది 18 టన్నులు రంగులు.. ఈసారి 22 టన్నులు
- ప్రతిమలను ప్రముఖులకు అందజేయనున్న పీసీబీ




సహజసిద్ధ రంగులు అద్దుకున్న గణనాథులు



రాజేంద్రనగర్: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రముఖులకు అందించేందుకు కాలుష్య నియంత్రణ మండలి సహజసిద్ధ రంగులు వాడిన గణనాథుల తయారీలో నిమగ్నమైంది. వీటిని రాజేంద్రనగర్‌లోని సహజసిద్ధ రంగుల తయారీ ప్రాజెక్ట్ ఆవరణలో హోంసైన్స్ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు సిద్ధం చేస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థ అయిన హోంసైన్స్ విభాగం రెండేళ్లుగా వర్సిటీ ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్ రావు చొరవతో సహజసిద్ధ రంగులను తయారు చేస్తోంది. వీటిని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలితో పాటు స్వచ్ఛంద సంస్థలకు అందజేస్తోంది. గత సంవత్సరం 18 టన్నుల రంగులను తయారు చేసిన ఈ సంస్థ ఈసారి 22 టన్నుల రంగుల ఉత్పత్తి చేస్తోంది. ఇప్పటికే 10 టన్నుల రంగులను గణనాథులకు వాడేందుకు అందజేసింది. పూలు, గింజలు, మొక్కల వేర్లు, బెండ్లతో వీటిని తయారు చేయడం గమనార్హం. పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా వీటిని తయారు చేస్తున్నారు. నూటికి నూరు శాతం సహజసిద్ధంగా రంగుల తయారీ కొనసాగుతోంది.

సంస్థ ఆవిర్భావం...

సైఫాబాద్‌లోని హోంసైన్స్ కళాశాల 10 ఏళ్లుగా సహజసిద్ధ రంగుల తయారీ విషయమై పరిశోధనలు చేస్తోంది. మూడేళ్ల క్రితం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక అందించాలని సూచించింది. దీంతో రూ.5 కోట్లతో హోంసైన్స్ కళాశాల ప్రణాళిక రూపొందించింది. ఇందులో కోటి రూపాయలను అందించడంతో రాజేంద్రనగర్‌లోని వర్సిటీ ఆవరణలో పరిశోధన సంస్థ ఏర్పాటు చేశారు. ఏడాది నుంచి రంగుల తయారీ ప్రారంభించింది. దీనికి డాక్టర్ ఆర్. గీతారెడ్డి ప్రధాన శాస్త్రవేత్తగా వ్యవహరిస్తున్నారు.


రంగులను చూపిస్తున్న విద్యార్థి

ఇప్పటికే 10 టన్నుల రంగుల పంపిణీ..

కాలుష్య నియంత్రణ మండలి లక్ష గణనాథులకు సరిపడే రంగులను తయారు చేయాలని సూచించింది. దీంతో 22 టన్నుల రంగులను తయారు చేస్తున్నారు. ఇందులో 12 టన్నుల తెలుపు రంగు, 10 టన్నుల తొమ్మిది రకాల రంగులను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం ఈ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ద్వారా టెండర్లు దక్కించుకున్న నిర్వాహకులకు 10 టన్నుల సహజసిద్ధ రంగులను అందజేసింది.

తొమ్మిది రంగుల్లో..

పువ్వులు, బెండ్లు, వేర్లు, గింజలతో తొమ్మిది రకాల రంగులను తయారు చేస్తున్నారు. పసుపు, పింక్, ఆరెంజ్, బ్లూ, గ్రే, వైలెట్, గ్రీన్, బ్రౌన్, బ్లాక్ రంగుల తయారీ ప్రస్తుతం కొనసాగుతోంది.

ధరలు: తెలుపు రంగు లీటర్‌కు రూ.100, ఇతర రంగులు లీటర్‌కు రూ.400, నలుపు రంగు లీటర్‌కు రూ.600 చొప్పున ధర నిర్ణయించారు.

వీటి నుంచి ఈ రంగులు..

సహజసిద్ధ రంగుల కోసం భారీ యంత్రాలను వినియోగిస్తున్నారు. ఇందులో కార్మికులతో పాటు విద్యార్థులు, శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. పసుపు రంగు కోసం బంతి పూలు, మోదుగు పూలను వినియోగిస్తున్నారు. ఆరెంజ్ రంగు కోసం అనాస గింజలు, బ్లూ రంగు కోసం నీలిపువ్వులు(ఇండిగో), పింక్ రంగు కోసం సప్ప ఉడ్, బ్రౌన్ రంగు కోసం మంజిస్తా, బ్లాక్ కలర్ కోసం రతన్ జోత్ బెరడ్, తెలుపు రంగు కోసం సుద్ద, బంక మట్టిని వినియోగిస్తున్నారు.

రోజుకు రెండు టన్నులు...

సహజరంగుల తయారీ శాలలో రోజుకు రెండు టన్నుల రంగులను తయారు చేసేందుకు గాను యంత్రాలు ఉన్నాయి. వీటిని 55 లక్షల రూపాయలతో కొనుగోలు చేశారు. ఈ రంగుల తయారీలో ఎలాంటి రసాయనాలను వాడడం లేదు.

తయారీ విధానం..

రంగు కోసం వినియోగించే పూలు, ఇతర వాటిని ముందుగా ఎండలో ఎండబెడతారు. అనంతరం వాటిని భారీ పాత్రల్లో వేసి నీటిలో మరగబెడతారు, వాటి నుంచి రంగు వెళ్ళేంత వరకు మరగబెడతారు, అనంతరం వడబట్టి ఇతర వాటిని కలిపి రంగును తయారు చేసారు. వీటిని ప్లాస్టిక్ డబ్బాలలో నిల్వ చేస్తారు.

కాసులు కాజేసి కడుపులు మాడుస్తారా?

- కూరగాయలు వండాల్సిందిపోయి నీళ్ల చారుతో పెడతారా..
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టకుండా ఇదేం నిర్లక్ష్యం..?
- కొత్తపల్లిలో వంట సిబ్బందిపై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆగ్రహం
- ఇక్కడి వంట నిర్వాహకులను వెంటనే మార్చాలని డీఈఓకు ఫోన్


వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం: నిధులు కాజేస్తూ.. నాణ్యత లేని భోజనం పెట్టి పిల్లల కడుపు మాడుస్తారా.. ఇదెక్కడి న్యాయం.. మీ పనితీరు ఇదేనా అంటూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి వంట సిబ్బందిపై మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు సన్నబియ్యం పంపిణీ చేసి కూరగాయలకు డబ్బులిస్తుంటే మీరేమో మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గొల్ల, కురుమలకు గొర్రెల పంపిణీ, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసేందుకు ఎమ్మెల్యే కొత్తపల్లికి వచ్చారు. కార్యక్రమాల ముగింపు అనంతరం సర్పంచ్ లతా నారాయణరెడ్డి కోరిక మేరకు భోజనం చేసేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఆ సమయంలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్నారు. విద్యార్థుల దగ్గరకు వెళ్లిన ఆయన.. ఏమ్మా.. నాణ్యమైన భోజనం పెడుతున్నారా.. వారానికి మూడు రోజులు గుడ్డు ఇస్తున్నారా.. అని అడుగుతూ.. ఈ రోజు ఏం కూరగాయల వండారంటూ పేట్ల వైపు చూసేసరికి నీళ్ల పప్పుచారు కనిపించింది. ఇదేంటి.. ఈ రోజు మెనూలో ఏం ఉందని అడిగారు. మంగళవారం కూరగాయలతో కూడిన భోజనం పెట్టాల్సి ఉంది. కాని విద్యార్థుల పేట్లలో చూస్తే నీళ్లచారు ఉంది. ఎమ్మెల్యే వెంటనే వంట సిబ్బందిని పిలిచారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదా.. నీళ్ల పప్పురేంటి.. అని వంట సిబ్బందిపై మండిపడ్డారు. నిత్యం ఇలాంటి నీళ్ల చారే దిక్కు సార్ అంటూ విద్యార్థులు కూడా ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. కూరగాయలు దొరకడం లేదు సార్ అందుకే పంపుచారు భోజనం పెడుతున్నామని వంట సిబ్బంది చెబుతుండగా.. ఆయన మరింత ఆగ్రహానికి గురయ్యారు. వెంటనే డీఈఓ సత్యానారాయణరెడ్డికి ఫోన్ చేశారు. కొత్తపల్లిలో మధ్యాహ్నం భోజనం వండిపెట్టే సిబ్బందిని వెంటనే మార్చాలని సూచించారు. ఎమ్మెల్యే ఫిర్యాదుకు వెంటనే స్పందించిన డీఈఓ.. మధ్యాహ్నం ఎంఈఓ వినోద్‌కుమార్‌ను పిలిచి వెంటనే పాఠశాలను తనిఖీ చేసి తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి రైతు బలి

- ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయబోయి మృత్యువాత
- భార్య కళ్లెదుటే గిలగిలా కొట్టుకుంటూ దుర్మరణం
- మంచాల మండలం లోయపల్లిలో ఘటన


మృతుడు ధర్మానాయక్

మంచాల: విద్యుత్ శాఖ నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద షాక్ కొడుతోందని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించక పోవడంతో ఓ రైతు ప్రాణాలు కోల్పోయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి... మంచాల మండల పరిధిలోని లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర ధర్మనాయక్ (45) వృత్తి రీత్యా రైతు. తనకున్న రెండెకరాల్లో వరి సాగు చేశాడు. మంగళవారం మధ్యాహ్నం పొలంలో వరి పంటకు నీరు పెట్టడానికి వెళ్లాడు. నీళ్లు రాకపోవడంతో ధర్మనాయక్ పరిశీలించి ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ అయ్యిందని గమనించాడు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చాడు. అయినా వారు స్పందించలేదు. గత్యంతరం లేక తనే కాళ్లకు చెప్పులు వేసుకొని, కర్రకు బట్ట చుట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేయడానికి ప్రయత్నించాడు. కరెంట్ షాక్ తగలడంతో ధర్మనాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయ్యాడు. సంఘటన జరిగిన సమయంలో ధర్మానాయక్‌కు భార్య రాజీ అక్కడే ఉంది. భర్త విద్యుత్ షాక్‌తో గిలగిలా కొట్టుకుని ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేయలని నిస్సహాయ స్థితిలో ఉండిపోయింది. మృతుడికి భార్య రాజీతో పాటు రమేష్‌నాయక్, సురేష్ నాయక్ అనే ఇద్దరు కుమారులు, కూతురు కవిత ఉంది. రైతుల ఒత్తిడి మేరకు విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చారు. విద్యుత్ శాఖ నుండి రూ.4లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


రైతు ధర్మా నాయక్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

సంఘటనపై విచారణ జరపండి
ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

రైతు ధర్మానాయక్ మృతి విషయంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం తేలితే బాధ్యులను వెంటనే సస్పెండ్ చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ధర్మానాయక్ చనిపోయాడని మంచాల ఎంపీపీ జయమ్మ ఎమ్మెల్యేకు మంగళవారం సమాచారం ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటనే విద్యుత్ శాఖ డీఈఈ సురేందర్‌రెడ్డికి ఫోను చేసి సంఘటనపై విచారణ జరిపించాలని.. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఉన్నట్టు తేలితే వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు. బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తకు మెమో జారీ


అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న మల్లారెడ్డి

బండకుంటతాండ(కొత్తూరు): నందిగామ మండలం బండకుంట తండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం తెరిచిన గంటకే మూసివేయడంపై ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లారెడ్డి స్పందించారు. మంగళవారం ఆయన బండకుంట తండా, నందిగామలోని 1వ కేంద్రాన్ని సూపర్‌వైజర్ లోవకుమారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బండకుంట తండాలో అంగన్‌వాడీ కార్యకర్త నిర్మల ఎలాంటి సమాచారం లేకుండా విధులకు రానట్లు గుర్తించారు. దీంతో ఆమెకు మెమో జారీ చేశారు. అంగన్‌వాడీలు తప్పకుండా సమయపాలన పాటించాలని సూచించారు.

'రాజా బహద్దూర్' సేవలు చిరస్మరణీయం


వేంకటరామారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రఘుపతిరెడ్డి తదితరులు

కాచిగూడ: సమాజాభివృద్ధికి, విద్యా వ్యాప్తికి రాజా బహద్దూర్ వేంకటరామారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని రాజా బహద్దూర్ వేంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఎడ్ల రఘుపతిరెడ్డి అన్నారు. రాజా బహదూర్ 149వ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలోని వేంకటరామారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేంకటరామారెడ్డి నగరంలో పేద విద్యార్థుల కోసం వసతి గృహాలు, మహిళా కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి, సొసైటీ కార్యదర్శి కుందవరం వెంకటరెడ్డి, ఎం.పాపారెడ్డి, రెడ్డి మహిళా హాస్టల్ కార్యదర్శి పి.స్వరూపారాణి, ఎస్.హనుమాన్ రెడ్డి, కె.మట్టారెడ్డి, ఎం.భారతి, ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మసీదు స్థలాలు పరిరక్షిస్తాం

గోల్కొండ: మసీదు స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ వక్ఫ్‌బోర్డు చైర్మన్ మహ్మద్ సలీమ్ చెప్పారు. షేక్‌పేట్‌లో వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురయ్యాయని, ఓయూ కాలనీ లో మసీదుకు కేటాయించిన స్థలాన్ని కాలనీ హౌసింగ్ సొసైటీ విక్రయిస్తోం దని స్థానిక ముస్లిం సంఘాల నాయకులు ఆరోపించా రు. ఆయా సంఘాల నాయకులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరిఫ్ సుల్తాన్ వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను మంగళవారం కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ... వక్ఫ్‌బోర్డు స్థలాలపై సర్వే నిర్వహిస్తున్నామని, కబ్జాకు గురైన వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. మసీదు స్థలా లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, స్థలం స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు. జుల్ఫికర్, అమాన్ ఉల్లా తదితరులున్నారు.


సలీమ్‌ను సత్కరిస్తున్న నాయకులు

ట్రిపుల్ తలాఖ్‌పై చట్టం చేయాలి
మానవహక్కుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు రసూల్


జీఎస్ రసూల్

మణికొండ(రాజేంద్రనగర్): ట్రిపుల్ తలాఖ్ కారణంగా మహిళలు, వారి పిల్లలు ఎన్నో అనర్థాలకు గురవుతున్నారని, వారికి న్యాయం జరిగేలా పార్లమెంట్ చట్టం తయారు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని మానవహక్కుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జీఎస్ రసూల్ సూచించారు. మంగళవారం ఆయన గండిపేట మండలం మణికొండలో ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. వాట్సప్, ఫేస్‌బుక్‌లాంటి సామాజిక మాధ్యమాల్లో సైతం మూడుసార్లు తలాఖ్ చెబుతుండటం సరైన పద్ధతి కాదన్నారు. ఖాజీ సంతకాలతో నిఖా జరుగుతుందో.. అదే పద్ధతిలో ఇరుపక్షాల పెద్దలు, బంధువుల సమక్షంలో తలాఖ్ తీసుకునేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. విడాకులు తీసుకునే మహిళతో పాటు వారికి పిల్లలు ఉంటే జీవనోపాధికి మార్గం చూపాల్సిన బాధ్యత పెద్దలతో పాటు ఖాజీలపైనా ఉంచాలన్నారు. మనోవర్తి కల్పించే బాధ్యతను విడాకులు కోరుతున్న వారే భరించే పరిస్థితి వస్తే ఎంతో మార్పు వస్తుందన్నారు. ఆయా విషయాలను సమాఖ్య తరపున పార్లమెంట్ కమిటీకి రాతపూర్వకంగా తెలియజేస్తామని రసూల్ పేర్కొన్నారు.

47 కోడె దూడల పట్టివేత

పహాడీషరీఫ్: లారీలో తరలిస్తున్న 47 కోడె దూడలను పహాడీషరీఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం... పహాడీషరీఫ్ గ్రామానికి చెందిన గౌస్ అనే వ్యక్తి విజయవాడ హనుమాన్ జంక్షన్‌ల్ 47 కోడె దూడలను కొనుగోలు చేసి లారీలో పహాడీషరీఫ్‌కు తరలిస్తున్నాడు. బక్రీద్ నేపథ్యంలో తుక్కుగూడలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు మంగళవారం ఉదయం లారీని నిలిపి తనిఖీలు చేయగా 4 ఏళ్ల లోపు వయసు కలిగిన 47 కోడె దూడలున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై గౌస్‌తో పాటు డ్రైవర్ శంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కోడె దూడలను అబ్దుల్లాపూర్ మెట్‌లోని ఆలేటి గోశాలకు తరలించారు.

ప్రభుత్వ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర

సుల్తాన్‌బజార్: ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రను తిప్పికొట్టాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్స్ యూనియన్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల కన్వీనర్ ఎన్‌వీవీఎస్ఆర్ శర్మ పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం బ్యాంకు ల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాం డ్ చేశారు. మొండి బకాయిలు వసూలు చేసేందు కు కొత్త చట్టాలు చేయాలని కోరారు. బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకుల సంఘాలు ఇచ్చిన ఒక్కరోజు సమ్మె విజయవంతమైందని పేర్కొన్నారు. కోఠిలోని ఎస్‌బీఐ లోకల్ హెడ్ ఆఫీస్ కార్యాలయ ప్రాంగణంలో యూఎఫ్‌బీయూ ఇచ్చిన పిలుపు మేరకు బ్యాంకు ఉద్యోగులు, అధికారులు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణతో ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 10 లక్షల మంది ఉద్యోగులు సమ్మెకు దిగారని, 5వేల బ్రాంచీలు మూతపడ్డాయని చెప్పారు. మొండి బకాయిదారులపై క్రి మినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ బ్యా ంకులను ప్రోత్స హిస్తోందని ఆరోపించారు. కారుణ్యా ని యామకాలు పునరుద్ధరించాలని, బ్యాంక్ బోర్డులకు ఎంప్లాయ్ డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్, రమేష్(ఏఐఈఏ), క్రాంతి, హర్షవర్ధన్, సుబ్రమణ్యం(ఏఐబీవోసీ), రాధాకృష్ణ (ఎన్‌సీబీఈ) శ్రీరామ్, జనార్దనాచారి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ అ సోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు సమ్మెకు దిగారు.



మాట్లాడుతున్న శర్మ, సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు, ఖాళీగా కనిపిస్తున్న కోఠిలోని ఎస్‌బీఐ బ్యాంక్



■ లెక్చరర్స్‌కు శిక్షణ: నీట్, జెఇఇ - మెయిన్స్ లెక్చరర్స్‌కు & ఐఐటి పౌండేషన్ టీచర్స్ & ప్రిన్స్‌పాల్స్‌కు శిక్షణ ఇవ్వబడును. బలరాం: 9885526890, facultypoint@gmail.com [H-691460]

■ **Medical courses for SSC or INTER** Pass/Fail join job guaranteed and recongnized by telangana governament: DMLT, Nursing, Optometry, Physiotheraphy, Operation theatre, Rediography Tech and SSC/ INTER One sitting, Degree (BA, B.Com General/Computers, BBA, B.Sc), VGR College. Ph: 9000191555, 64628555, 8712312337 [H-785089]

SPOKEN ENGLISH

■ **30 Days Free Spoken English** Course by Faculty Factory Balaram Consultancy Services facultypoint@gmail.com. 9885526890. [HA-2333]

■ **English Fluency Trining & Job** Interview Training 100% Assurance @ Vega's. Ph: 9248481331. Just 2900/- only. Dilsukhnagar & Nallakunta. [H-691022]



FLAT FOR SALE

■ **SFT** 2,800/లకే ఇంటర్నేషనల్ Airport (VJA) IT Park వద్ద కీసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2 & 3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ✆ 94401 20033, 73372 43565 [B-1106]

HOUSE FOR SALE

■ **Indp. Duplex** హౌస్ **HMDA Lay** out 25L to 50L. 5 KM from ఆదిబట్ల, IT కపంపెనీస్, Nr. ORR, లోన్స్ B.భీమ్ రెడ్డి. 9700974808, 8885060742 [H-691020]

■ గండి మైసమ్మ దగ్గర గాగిల్లాపూర్‌లో గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండ్లను ఆనుకొని అన్ని డెవలప్‌మెంట్స్‌తో 150 చ॥గజాల ఫ్లాట్స్ & 2 BHK Indp. 70%. బ్యాంక్ లోన్స్. 9494100200. [HA-1696]

■ **Indp. House, 210 Sq.Yds,** 95lac, hasthinapuram, s-w cnr @7337058451 [HA-2872]

■ **Shamirpet 2 BHK House for Sale** Prajay Water. Front Rate: 18 lakhs, Plot Area 140 Sq.Yds, Builtup Area- 835, Sft. Site Visit Ph: 9505666778, 9010453456. [H-693348]

■ **Indp. 2 BHK 19,90,000/- Nr. Hayath nagar** Gated Comm. with all Developments Loans. HMDA LRS R.Laxma Reddy. 9290009902, 9441091936, 8019622225. [H-691027]

LAND FOR SALE

■ ఉచితం. వినాయక చవితి సందర్భంగా AVM వెంచర్స్ వారి సువర్ణావకాశం. Hyd. లో న్యూ ఫార్మాసిటికి దగ్గరలో 1 ఎకరం కేవలం 10 లక్షలు. ఇది తీసుకున్న వారికి 200 గ॥ ప్లాటు హైదరాబాద్ లిమిట్స్‌లో ఉచితంగా ఇవ్వబడును. 9493166709, 8897495566. [HA-2076]

PLOT FOR SALE

■ గండి మైసమ్మ 'X' రోడ్ వద్ద, ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఇంటి స్థలాలు with LP No: 0046/HMDA/ 2017. చ॥గ॥ రూ. 13,700/- లకే. బ్యాంక్ లోన్స్ & స్పాట్ రిజి॥. 9951381533. [H-691358]

■ సిద్ధిపేట్ జిల్లా పరిధిలో కోమరవెళ్ళి 1st కమాన్ హైవే నుండి దేవస్థానం వెళ్ళే రోడ్‌లో ప్లాటింగ్ చేసిన స్థలం సౌత్/ ఈస్ట్ ఫేస్ 2 రోడ్స్‌లో 2250 గ॥ మొత్తం అమ్మబడును. ఫోన్: 9908315760, 7702510312. [H-693934]

■ **ECIL,** నాగారంలో **368 Sq.Yds N/F** ప్లాటు కలదు. మరియు యాదాద్రి, సురేంద్రపురి మెయిన్ రోడ్‌కి 500 మీ॥ దూరంలో 5999/- Per Sq.yd ప్లాట్లు కలవు. ఫోన్: 7207272888, 9182261844 [H-693431]

■ **ఇల్లు కట్టుకోవడానికి 60 గ॥ 57 వేలకే.** 5 వేలకే బుకింగ్ & 4000×13 నె॥. Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణభూమి. ఫోన్: 9346887779. [HA-5826]

■ 99,000/-లకే 100 చ॥గ॥ల ఇంటి స్థలం శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ ఫ్రీ. సైట్ విజిట్. సంప్ర: 9949695027. [HA-6894]

■ యాదాద్రి టెంపుల్‌కి 1 KM లో DTCP అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో విత్ ఆల్ డెవలప్‌మెంట్స్ ప్లాట్లు కలవు. లాంచింగ్ ఆఫర్ 10గ్రా॥ గోల్డ్ ఫ్రీ. ఫోన్:9951662211. [H-693928]

■ ఇల్లు కట్టుకోవడానికి 150 గం॥ 1.49 వేలకే షాద్‌నగర్, మోమీన్‌పేట్, వికారాబాద్, సంగారెడ్డి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్, 7 వేలకే బుకింగ్ & 7000X20 నె॥. 9542671999 [HA-5827]

■ రాజేంద్రనగర్‌కు శంషాబాద్‌కు దగ్గరలో రంగారెడ్డి జిల్లానందు లోకల్ బస్సుల 100 గ॥ 1,50,000/- మాత్రమే EMI, ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ, @ Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్‌బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్. Ph: 9849973149, 23739969. [HA-6892]

■ **150 గ॥ 15 వేలకే, రిజి॥ & మిగత** 6500x16 నె॥ వాయిదాలు, Nr. ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్, Nr. సువర్ణ భూమి. 9505289998 [HA-5825]

■ **Adibatla HMDA** అప్రూవ్డ్ **All** డెవలప్‌డ్ ప్లాట్లు Near TCS, CTS, TATA ఏరోస్పేస్, BDL, Exit no-12, వండర్‌లా. 9618882020. [HA-1550]

■ షాద్‌నగర్ టౌన్‌లో 100 గ॥ 1,50,000/- EMI (నెలకు 5 వేలు మాత్రమే) ఫ్రీ రిజి॥, సైట్ విజిట్ ఫ్రీ, సంప్ర: Maathru Bhoomi Housing Pvt Ltd, # 73/A, 2nd ఫ్లోర్, మాస్టర్ బ్లిస్ అపార్ట్‌మెంట్, శివబాగ్ కాలనీ, అమీర్‌పేట్, Ph: 8185936389, 040-40246023. [HA-6893]

■ షాద్‌నగర్ మీదుగా నిర్మించబడుతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా 10 సం॥ ఉచిత సంరక్షణ సకల సౌకర్యాలతో ప్రభుత్వ అనుమతులున్న 4 లక్షల విలువైన గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు కలవు. ఫోన్: 9063896536 [HA-030]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99493 73454 [B-385]

■ **Thimmapur Open Plot for Sale, Sujeevan** Group, Jayalakshmi Nagar, Mallapur (V), Rate: 2999/- per Sq.Yd. Plot Size: 150, 300, 450, 600, 750, 1000, Site Visit: 9133890666, 7997853399. [H-693349]

■ **N/E Corner Plot 1783 Sq.Yds.** with 3 Sided 40 Ft. Road for Sale at Gandi Maisamma Before ORR Suites for Apts. Cont. 9866568999. [H-691453]



FOR SALE

■ శ్రీ ఎలక్ట్రానిక్స్ LED, TV's, Laptops, Smart Phones, AC, Brand New అమ్మబడును, కొనబడును. ఫోన్: 9581957182. [H-691363]

■ ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవైనా అమ్మబడును/ కొనబడును. వివరాలకై సంప్రదించండి: 9985014638. [H-691359]

■ శ్రీ శక్తి గణపతి ఎలక్ట్రానిక్స్ **LED T.V.**లు మొబైల్ ఫోన్లు, A/C, ఫ్రిజ్‌లు, I ఫోన్లు, బ్రాండ్ న్యూ కొనబడును. సంప్ర: 7207607746. [HA-366]

■ శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్ **LED T.V** లు మొబైల్ ఫోన్లు A/C, ఫ్రిజ్‌లు, i ఫోన్లు బ్రాండ్‌న్యూ కొనబడును. సంప్రదించండి. 9705490653, 7702779307. [HA-369]

ASTROLOGY



■ బ్రహ్మనాడి 8,700 సంవత్సరాలు నాటి యోగుల భాష ఆధారంగా మీ బ్రొటనవేలు చూసి పరిష్కారాలు చెప్పబడును. ఆవుతు సోమశేఖర రెడ్డి, బసంత్‌నగర్, కాచిగూడ 'X'రోడ్. 9848372482 [HA-48324]

■ ఓం శక్తి జ్యోతిష్యం - సమ్మక్క పూజారి - ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు, చెడు ప్రయోగాలు పరిష్కారం. ముఖం, చేయిచూసి జ్యోతిష్యం చెప్పును. టెంపుల్ బస్టాప్. KPHB. 9848163144. [HA-2125]

■ బాబా బషీర్ ఖాన్ వ్యాపారంలో నష్టం, ప్రేమ, వివాహం, విద్య, విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ॥ సమస్యలకై వెంటనే సంప్ర: 9989689194. [H-693865]

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ బ్యాంకులు/ సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ఫోన్: 9550961658. [H-693234]

■ ఆయిల్‌టిన్ కేప్స్ తయారు చేయు మిషన్లు అమ్మకం. అధిక ఆదాయం పొందండి. ముడి సరుకు ఇచ్చి తయారైనవి కొంటాం. అగ్రిమెంటు కలదు. సంప్ర॥ RJ ఎం॥ప్రై॥- 82978 55042. [R-265]

■ బిజినెస్‌లో ఇన్‌వెస్ట్‌మెంట్ పెట్టాలని అనుకున్నవాళ్ళకు మంచి అవకాశం, ఖచ్చితమైన ఆదాయం, సురక్షితం సంప్రదించండి. 7799600099. [H-691073]

■ బ్యాంకుల్లో / సంస్థల నుండి తాకట్టులో ఉన్నా మీ బంగారన్ని విడిపించి అధికధరకు కొనబడును సంప్రదించండి. DSNR: 9550075465 [H-691407]

■ మా వ్యాపారానికి వృద్ధి కొరకు పెట్టుబడి దారులు కావలెను.ఒక ఎకరము భూమి సెక్యూరిటీగా అగ్రిమెంట్, పోస్ట్‌డేటెడ్ చెక్‌లు ఇవ్వబడును. 9948213456/ 9133558833 [H-693347]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి, విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595429]

■ ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఆర్థిక స్వేచ్ఛ పొందుతూ & విదేశీ ప్రయాణం ఉచితం (Age: 25+) వివరాలకై 9390327842, 7013775609 [H-693970]

■ **Exports** కోసం క్యాండిల్స్ కావలెను మీ ఇంట్లో ఉండి క్యాండిల్స్ చేస్తూ మీరు చేసిన క్యాండిల్స్ మేమే కోంటాం, శిక్షణ పీజు: 500/- ఫోన్: 8008043415/7075998425 [H-693346]

■ మా వ్యాపార అభివృద్ధి కొరకు కొలట్రాల్ కొరకు బిల్డింగ్ ప్రాపర్టి కావలెను, నోటరీ ప్రాపర్టి, తాకట్టువున్న ప్రాపర్టి తీసుకోబడును. Ph: 9505026109 [H-691015]

■ **Investment Opportunity in** Digital Health Care and Media with Very Good ROI. Contact Serious Investors only. Ph: 9032064466. [H-693565]

■ **Self Employment Training for** UnEmployees & House Wives can Earn 10K to 20K per Month Balram Consultancy Services. 8977799840. [HA-2335]

CHITS & DEPOSITS

■ కపిల్ & శ్రీరామ్ చిట్స్ **1L-50L** వరకు చిట్స్ న్యూ & వేకెంట్ చిట్స్. 5L-50L వరకు వేసిన వారికి 2000/- వర్త్ గిఫ్ట్ కలదు. & బిజినెస్, పర్సనల్ లోన్స్. 9948208005/8523823075 [H-691558]

■ అక్షర చిట్స్‌లో 5,10,15, 25, 50 లక్షల న్యూ & వేకెంట్ చిట్స్ కలవు. కావల్సిన వారు T.S. Rao ABNను సంప్ర॥ గలరు. Ph: 8179948281, 7331159546. [HA-48015]

HEALTH CARE



■ మీ ఇంట్లో మందు త్రాగుటకు బానిసై ఉన్నారా? త్రాగుట మానండి, త్రాగే వారికి తెలియకుండా మాన్పించండి. హోమియో మందు (ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు) సంప్ర: 8099380993. [HA-5830]

HOME NEEDS



PEST CONTROL

■ హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్ వారి వాసన లేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చదలు, బొద్దింకలు నివారించే సంస్థ 5 సం॥ గ్యారంటీ. ఫోన్: 9059989604, 7981533849. [HA-499]

PERSONAL CARE



CHANGE OF NAME

■ **I, KM MANJU KUMARI R/o. F.No. 7,** Sree Alivelu Residency, Jyothi Colony, Trimulgherry, Sec-bad-15. Changed my name as MANJU ROHATGI W/o. AMIT ROHATGI after marriage. for all Records. [HA-48420]

■ **I, J.Swapna R/o. 33-4/6/B, P.No. 9,** R.K.Puram, Sec-bad-500056. Changed my name as S.SWAPNA W/o. S.RAJU for all Records. [HA-48422]

■ **I, BANDA VASANTHA LAKSHMI** W/o. B.K.S PRASAD Tarnaka, Hyd. Changed my name from BHANDAKAVI VASANTHA to BANDA VASANTHA LAKSHMI after Marriage. [HA-48414]

■ **I, R.CHARAN RAJ R/o. 33-4/6/B,** P.No.9, R.K.Puram, Sec-bad-500056. Changed my name as R.CHARAN S/o. S.RAJU for all Records. [HA-48423]

OLD AGE HOME

■ మదర్ & ఫాదర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీసెస్. మా హోం నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, కోమాలో ఉన్నవారికి, అంతిమ స్థితిలో ఉన్న వారికి మంచి వాతావరణంలో రుచికరమైన భోజనం, 24గం॥ డా॥,నర్సింగ్, ఆయా, ఫిజియోథెరపి సేవలు అందించబడును. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక శ్రద్ధ. సరూర్‌నగర్. 9248580427, 9676335813. [HA-1134]

■ కల్వరి హోంకేర్ & ఓల్డేజ్‌హోం వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయడానికి వంటచేయడానికి, పిల్లల్ని చూసుకోవడానికి పనివారిని పంపగలం. 7093153555, 7032769777. [H-693622]



■ వెబ్‌డిజైనర్స్ & MS Office & ఇంటర్నెట్ కాన్సెప్ట్స్ కావలెను. నిజాంపేట్. సంప్ర: 040-48524666. foodbowlshyd@gmail.com [H-691364]

■ స్పాట్ జాయినింగ్ జీతం: 18,000/- తెలుగు కాల్‌సెంటర్ 350 ఖాళీ పోస్టులకు (only Female) స్టాఫ్ అర్జెంటుగా కావలెను. Q:10th-P.G., All ఏరియాస్. 9603525008, 8801828921. [H-691412]

■ డైరెక్ట్ జాబ్స్: **DSA** బ్యాంక్ ఏజెన్సీలకై తెలుగు/ ఇంగ్లీష్/ హిందీ కా॥సెం॥ టెలీకా॥, రిసెప్ష॥, డేటా ఎంట్రీ, కలెక్ష॥, పిక॥ M/F, F/Exp./ P/F టైం, జీ: 14K-20K, Qly:10-PG. ఫోన్:7013471935, 9000618685 [H-691559]

■ రియల్ ఎస్టేట్ కంపెనీలో అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్స్. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, M/F కావలెను. Q: ఇంటర్ - డిగ్రీ, Sal: 8-20K, Cont: 9550621003, 9848882734. [H-693871]

■ వెంటనే కావలెను. సనత్‌నగర్‌లో **D-** మార్ట్ దగ్గర ఎలక్ట్రానిక్స్ కం॥లో పనిచేయుటకు హెల్పర్స్ అర్జెంట్‌గా కావలెను. జీతం: 8,000/- to 12,000/-+ ESI + PF. ఫోన్: 9550436067, 9704994918. [HA-7860]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఉద్యోగం చేయుటకు ఏదైనా మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన M.M లు, G.M. లు, A.G.M. లు కా॥ ఫిక్స్‌డ్ సాలరీ. 15 వేలు+ఇన్సెంటీవ్స్ (నో టార్గెట్) Age: 20-30 సం॥ Qly: 10th, ఇంటర్, డిగ్రీ. 7893393129 [HA-6895]

■ ప్రముఖ అడ్వర్టైజింగ్ కంపెనీలో **MAX** బొలెరో Vehicle నడుపుటకు డ్రైవరు కావలెను మరియు అదే కంపెనీలో పనిచేయుటకు సూపర్ వైజర్ కావలెను. జీతం: అనుభవంను బట్టి. ఆఫీస్: బోడుప్పల్. 7093770738. [H-693785]

■ ప్రముఖ కాల్‌సెంటర్‌కై **M/F** స్టాఫ్ కావలెను. ఆల్ ఏరియాస్. జీ: 14-20K. Q:10th-P.G., D/N. సంప్ర: 7337243721. [H-691029]

■ **5 & 3** స్టార్ హోటల్స్, ఫిలిం షూటింగ్ ఫంక్షన్స్, క్లబ్స్‌లో క్యాటరింగ్ బాయ్స్, డైలీ పే॥ 300-600 & కం॥లో హెల్పర్స్, హౌస్‌కీపింగ్, టె॥కా॥. జీ: 6- 15,000/-. రూం+ భోజనం ఫ్రీ. 9515158066, 9603149512. [H-691560]

■ **MNC** బ్యాంక్స్ **DSA & BPO** లలో **M/F** స్టాఫ్ కావలెను. Q:10th to PG, జీ॥16K to 20K+ Inc. అన్ని ఏరియాలకు కావలెను. ఫోన్: 9000734626, 9951312464. [H-693238]

■ క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. ఫంక్షన్ హాల్స్ & స్టార్ హోటల్స్‌లో పనిచేయుటకు పార్ట్ టైం 270/-, ఫుల్ టైం: 550/- డైలీ స్పాట్ పేమెంట్స్ రూం+ ఫుడ్ ఫ్రీ. (కన్సల్టెన్సీ కాదు) 9154097615 [H-691074]

■ అర్జెంటుగా ప్రైవేట్ బ్యాంకులకై **Female Q:-** 10 to PG, జీ: 8K-16K, No Target Home Based works, Daily, weakly payments. జీ: 8K-30K. Ph: 9160864845 [H-691028]

■ డైరెక్ట్ తెలుగు మాట్లాడే కాల్‌సెంటర్‌లకై **M/F** స్టాఫ్. Q:10th-P.G., జీ:10-18,000/- Exp. ఉప్పల్, KPHB, అ॥పేట్, సి॥బాద్, MP, ECIL, DSNR.:9525792337, 9912522479. [H-691410]

■ **5 & 3** స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. గర్ల్స్ 600-1200/- బాయ్స్ 450-900. P/F టైం రూం+ మీల్స్ స్పాట్ పేమెంట్స్. 7997777254, 9666847563. [H-693980]

■ మియాపూర్, మదీనాగూడ, కోఠి, బాలానగర్, బాచుపల్లి ఏరియాలకై సెక్యూరిటీ సూపర్ వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ గార్డ్స్ కా॥. జీ: 8-12వేలు. రూం ఫ్రీ. కన్సల్టెన్సీ కాదు. 7993293604, 9000405638. [HA-9258]

విద్యార్థులు.. దేశప్రగతికి పునాదులు

- ఇంటర్‌దశలోనే బంగారుబాటలు వేసుకోవాలి
- జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జయప్రదబాయి



ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఐఈఓ జయప్రదబాయి

షాద్‌నగర్‌రూరల్: విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా ఎదిగి దేశప్రగతికి ప్రధాన పునాదులు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జయప్రదబాయి ఆకాంక్షించారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మణ్ ప్రెషర్స్ డే నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల ఆవరణలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జయప్రదబాయి మాట్లాడుతూ ప్రతివిద్యార్థికి ఇంటర్మీడియట్ దశ ముఖ్యమైనదని ఇంటర్ దశలోనే తమభవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్, వీడియోగేమ్, టీవి, సినిమాలవంటి చెడు అలవాట్లకు తలగొద్దని సూచించారు. గణితశాస్త్ర అధ్యాపకుడు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరు దొంగిలించలేనిది విద్యఒక్కటేనన్నారు. మధ్యాహ్నభోజన దాత పాతూరివెంకట్రావు మాట్లాడుతూ ఆడపిల్లలు చదువకుంటే దేశానికి వెలుగునిస్తుందన్నారు. అనంతరం కాంట్రాక్ట్ లెక్చరర్స్‌సంఘం ఆధ్వర్యంలో అధ్యాపకులు డిఐఈఓ జయప్రదబాయి, సురేందర్‌రెడ్డి, పాతూరివెంకట్రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాలమణి, డిఐఈఓ కార్యాలయం సూపరింటెండెంట్ మోహన్‌రావు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు శ్యాంసుందర్, మల్లేష్, అధ్యాపకులు తులసివెంకటేష్, శివ్వాభాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, కిష్టప్ప, తారాశంకర్, ప్రశాంత్, సుధార్‌సింగ్, చంద్రశేఖర్, సంతోష్‌కుమార్, శ్రీకాంత్, మాధవి, నర్సింలు, కతాల్‌అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్నూరు కాపులు

రాజ్యాధికారం కోసం కృషి చేయాలి

మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవయ్య


రంగారెడ్డి జిల్లా మహాసభ కరపత్రాలను విడుదల చేస్తున్న మున్నూరు కాపు నేతలు

శంషాబాద్: మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండ దేవయ్య పిలుపునిచ్చారు. రాజ్యాధికారంలో వెనుకబాటుతనమే మున్నూకాపుల ఎదుగుదలను నిరోధిస్తుందన్నారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలో మున్నూరు కాపుల కీలక నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులంతా సంఘటతి శక్తిగా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్రసర్వే చేపట్టి కులస్థులకు సంబంధించిన డైరీని రూపొందిస్తున్నామన్నారు. ఈ నెల 27న శంషాబాద్ పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేయనున్న రంగారెడ్డి జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపుల ఐక్యతను చాటేందుకు అందరు ఏకంకావాలని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సర్ధార్ పుటం పరుషోత్తం రావు అన్నారు. అనంతరం సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు నాయకులు బుక్క వేణు గోపాల్, శంషాబాద్ జెడ్పీటీసీ సభ్యులు సతీష్, రాజశేఖర్, శ్రవణ్ వివిధ జిల్లాల నేతలు పాల్గొన్నారు.

కార్మికుల, కర్షకుల సమస్యలు తీర్చాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్


సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్

చేవెళ్ల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవటం లేదని పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కార్మికుల సంక్షేమం, ప్రభుత్వ వైఖరిపై సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా భూపాల్ మాట్లాడుతూ దేశంలో కార్మికులకు, కర్షకులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలేక పండించిన పంటలను నష్టపోవాల్సి వస్తుందని చెప్పారు. ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయకుండా కాల యాపన చేస్తున్నాయని ఆగ్రహించారు. కార్మికులు, కర్షకుల సమస్యలపై పోరాడేందుకు సీఐటీయూ అండగా ఉంట్టుందని చెప్పారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ కార్యదర్శులు జి.అశోక్, టి.జంగయ్య, సంఘం నాయకులు కె.నర్సింలు, సాయన్న, ప్రవీణ్, శివకుమార్, వెంకటయ్య, లింగం, గోపాల్, జిలానీ, నర్సింలు, ఆనంద్, రవి, మంజుల, శివనీల, నవీన్, రవి, విఠల జంగయ్య, పెంటయ్య, తదితరులు ఉన్నారు.

ఉద్యానపంటలతో అధిక లాభాలు

- వ్యవసాయశాఖ శాస్త్రవేత్త కృష్ణ
- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ డిప్యూటీ డైరెక్టర్ బాబు


మామిడి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారులు

బూర్గుల: ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చని వ్యవసాయశాఖ శాస్త్రవేత్త కృష్ణ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలం బూర్గులలో మామిడితోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మామిడిలో అధిక దిగుబడులు పొందాలంటే చెట్టుకు చీడపీడలుతగ్గి గాలి, వెలుతురు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొమ్మల కత్తిరింపు కత్తిరింపును జూన్ 2వ పక్షం, జూలై మొదటివారంలో చేపట్టాలని సూచించారు. పంట కోసిన సుమారు 20రోజుల వరకు కొమ్మలను అలాగే వదిలేయాలన్నారు. వర్షాలు ఆలస్యం అయినట్లయితే తోటకు తడినీరు అందించాలన్నారు. పదిసం వత్సరాలు పైబడిన తోటలో 1చెట్టుకు 100గ్రాముల పశువుల ఎరువు, 1000గ్రాముల నత్రజని లేదా 2కేజీల యూరియా, 1700గ్రాముల భాస్వరం లేదా 7కేజీల సూపర్‌ఫాస్పేట్, 1100గ్రాముల పొటాషియం జూలై నుంచి అక్టోబర్ వరకు నెలకు ఒకసారి చొప్పున వేయాలని సూచించారు. ఉద్యానశాఖలో రైతులకు ఇస్తున్న డ్రిప్ కావాల్సిన రైతులు స్థానిక కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రాజధానిలోని నెక్లస్‌రోడ్డులో ఈనెల 27నుంచి 30వరకు నిర్వహించే ఉద్యాన మహోత్సవమును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమన, జిల్లాఉద్యాన, పట్టుపరిశ్రమశాఖ అధికారి బాబు, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ సువర్ణ, ఉద్యానవనశాఖ అధికారిణి ఉషారాణి, రుక్మిణి, కిషోర్, మామిడిరైతులు తదితరులు పాల్గొన్నారు.

మసీదు స్థలాలు పరిరక్షిస్తాం



సలీమ్‌ను సత్కరిస్తున్న నాయకులు

గోల్కొండ: మసీదు స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ మహ్మద్ సలీమ్ చెప్పారు. షేక్‌పేట్‌లో వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురయ్యాయని, ఓయూ కాలనీ లో మసీదుకు కేటాయించిన స్థలాన్ని కాలనీ హౌసింగ్ సొసైటీ విక్రయిస్తోం దని స్థానిక ముస్లిం సంఘాల నాయకులు ఆరోపించారు. ఆయా సంఘాల నాయకులు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరిఫ్ సుల్తాన్ వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను మంగళవారం కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ... వక్ఫ్‌బోర్డు స్థలాలపై సర్వే నిర్వహిస్తున్నామని, కబ్జాకు గురైన వాటిని స్వాధీనం చేసుకుంటామన్నారు. మసీదు స్థలా లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో విచారణ జరిపించి, స్థలం స్వాధీనం చేసుకుంటామన్నారు.

నేటి నుంచి ఇంటింటికీ తహసీల్దార్లు

- ఫార్మా ఏర్పాటుకు భూముల సేకరణ
- పట్టా భూముల వివరాలు తెలుసుకునేందుకు సిద్ధం
- ప్రజాభిప్రాయ సేకరణకు ముందే భూముల సేకరణకు పరుగులు



ఫార్మాకు తీసుకోనున్న నక్కర్తమేడిపల్లిలోని పట్టా భూమి

యాచారం: ఫార్మాసిటీకోసం నక్కర్తమేడిపల్లిలో పట్టా భూముల సేకరించేందుకు బుధవారం నుంచి తహసీల్దార్లు ఇంటింటికీ తిరిగి రైతులను కలువనున్నారు. పట్టా భూములు ఇవ్వడానికి రైతుల అంగీకార పత్రాలు ఇవ్వగానే వెంటనే 2017 సవరణ చట్టం మేరకు టీఎస్ఐఐసీ అధికారులు భూములను రిజిస్ట్రేషన్ చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. సెప్టెంబర్ 18న నక్కర్తమేడిపల్లిలో ఫార్మా ఏర్పాటుపై కాలుష్య నియంత్రణ బోర్డు ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్న నేపథ్యంలో ఆ లోపే పట్టా భూముల సేకరణ పూర్తి చేయాలని అధికార యంత్రాంగం పరుగులు పెడుతుంది. నక్కర్తమేడిపల్లిలో మొత్తం పట్టా భూమి 2,200 ఎకరాలు ఉండగా 123 జీఓ ప్రకారం 477ఎకరాల భూమిని టీఎస్ఐఐసీ రిజిస్ట్రేషన్ చేసుకుంది. ఇంకా మిగిలిన 1,723 ఎకరాల భూమిని త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు కృషి మొదలు పెట్టారు. అందులో భాగంగానే మంగళవారం యాచారం తహసీల్దార్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ మధుకర్‌రెడ్డి తహసీల్దార్ పద్మనాభరావులో పాటు పలువురు అధికారులతో సమావేశమై రైతులను కలిసే పద్ధతులను తెలియజేశారు. ఈ నెల చివరిలోపే రైతులతో అంగీకార పత్రాలు తీసుకుని సెప్టెంబర్5 లోపే రైతులకు డబ్బులు అందించేలా కృషి చేయాలని సూచనలు చేశారు.

నాలుగు ప్రత్యేక టీంల ఏర్పాటు...

నక్కర్తమేడిపల్లిలో 1,723 ఎకరాల పట్టా భూముల సేకరణ కోసం ఆర్డీఓ నాలుగు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఆమనగల్లు, కడ్తాల్, కందుకూరు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ల పర్యవేక్షణలో ప్రత్యేక టీములు బుధవారం నుంచి నక్కర్తమేడిపల్లి గ్రామంలోని పట్టా రైతులను కలువనున్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లను ప్రకారం వారి ఇళ్ల వద్దకు వెళ్లి ఫార్మాకు మీ పట్టా భూమి ఇవ్వండి అని నచ్చజెపుతారు. రైతులు అంగీకారం తెలిపితే వెంటనే అంగీకారం పత్రంపై సంతకం తీసుకొని టీఎస్ఐఐసీ పేరు మీద వారి పట్టా భూమి రిజిస్ట్రేషన్ చేయడానికి ఏర్పాటు చేసి చెక్కులుఅందజేస్తారు. ఒక్కో తహసీల్దార్ పర్యవేక్షణలో జరిగే ఇంటింటి సర్వేకు ఒక ఉప తహసీల్దార్, రెవెన్యూ కార్యదర్శి ఉంటారు.

ఇలా నాలుగు టీములకు మొత్తం 15మంది బృందం బుధవారం నుంచి నక్కర్తమేడిపల్లిలో పట్టా రైతుల ఇంటింటికి వెళ్లి భూములు ఇవ్వాలని బుజ్జగించనుంది. ఇదే విషయమై తహసీల్దార్ పద్మనాభరావును సంప్రదించగా కేవలం 10 రోజుల్లోనే నక్కర్తమేడిపల్లిలోని 1,723 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని ఉన్నతాధికారుల ఆదేశాలున్నాయని అన్నారు.

బ్యాంకుల సమ్మె విజయవంతం



ఇబ్రహీంపట్నంలో మూతపడిన ఎస్‌బీఐ

ఇబ్రహీంపట్నం:

ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందామని బ్యాంక్ ఉద్యోగులు చేసిన ఒకరోజు సమ్మె మంగళవారం విజయవంతమైంది. ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వరంగ బ్యాంకులను మూసివేశారు. దీంతో ఖాతా దారులు బ్యాంకుల వద్దకు వచ్చి వెనుతిరిగారు. ప్రభుత్వ వాటాను విక్రయిస్తూ, ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని, బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు.

ప్రతిపాదిత ఎఫ్ఆర్డీఐ బిల్లును ఉపసంహరించుకోవాలని, నిరర్థక ఆస్తుల మాఫీలను వ్యతిరేకిస్తున్నామని, ఎగవేతదారులను శిక్షార్హులుగా ప్రకటించాలన్నారు. కారుణ్య నియామకాలను అమలు పరచాలని తదితర డిమాండ్లతో సమ్మెను చేపట్టారు. కాగా నగదు కోసం ఏటీఎంల వద్ద జనాలు క్యూకట్టారు.

ఆ భూములే మాకు జీవనాధారం

- తొలగించిన మా పేర్లను రికార్డుల్లో నమోదు చేయండి
- కలెక్టర్ రఘునందన్‌రావుకు యాచారం మండల రైతుల విజ్ఞప్తి



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న యాచారం మండల ప్రజలు

సాక్షి, రంగారెడ్డి జిల్లా: ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూముల వివరాలను రికార్డుల తొలగించారని యాచారం మండలానికి చెందిన రైతులు కలెక్టర్ రఘునందన్‌రావుకు ఫిర్యాదు చేశారు. వివిధ వర్గాలకు చెందిన తామంతా తమ తాతల కాలం నుంచి ఆ భూములను సదును చేసుకుని పంటలు పండించుకుని జీవన గడుపుతున్నామని కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు క్యామ మల్లేష్ ఆధ్వర్యంలో దాదాపు వంద మంది రైతులు కలెక్టర్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని నజ్దిక్ సింగారం, కురుమిద్ద, తాడిపర్తి తదితర గ్రామాల రైతులు దాదాపు 1,291 ఎకరాల్లో సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆ తర్వాత 1950లో కొండూరు రాఘవులు, వెంకయ్య తదితరులు పట్టాదారులుగా ఉండి.. 43మంది రైతులకు 968 ఎకరాల విస్తీర్ణానికి టెన్నెన్సీ (పీటీ) సర్టిఫికెట్లు అందజేసినట్లు నివేదించారు. ఇటీవల సదరు భూమంతా సింగారంలోని ఓం కాళేశ్వర స్వామి దేవాలయ భూములని, వీటిని సాగు చేసుకుంటున్న రైతులకు కౌలునామా పత్రాలు రాసిచ్చినట్లు వివరించారు. ఆ మేరకు కౌలు కూడా చెల్లించామన్నారు. అయితే, రెండేళ్లుగా ఆ దేవాలయ ఈఓ కౌలు వసూలు చేయకుండా నిలుపుదల చేశారని చెప్పారు. ఆ వెంటనే రెవెన్యూ రికార్డుల్లోంచి తమ పేర్లు తొలగించారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు జీవనాధారమైన ఈ భూములకు యధావిధిగా టెన్నెన్సీ ఇవ్వాలని కోరారు. అలాగే సాగు చేసుకుంటాం కాబట్టి పట్టాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ దార నర్సింహ, ఎండీ అయూబ్, డి.మల్లేష్, ఎన్.రాములు, బి.బలరాం, డి.జంగయ్య తదితరులున్నారు.

నేడు 'రైతునేస్తం'

- ఫోన్‌ఇన్‌లో జిల్లా ఉద్యాన అధికారి బాబు
- పథకాలు, సబ్సిడీలపై రైతులు తెలుసుకునే అవకాశం



సాక్షి, రంగారెడ్డి జిల్లా: రాష్ట్ర ఉద్యాన శాఖ అమలు చేస్తున్న పథకాలు, రాయితీ వివరాలను జిల్లా ఉద్యాన అధికారి బి.బాబుతో దూరదర్శన్ యాదగిరి ఛానల్ ద్వారా రైతులకు వెల్లడించనున్నారు. ఈ నెల 23వ తేదీన రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా ఆయన ఫోన్‌ఇన్‌లో అందుబాటులో ఉంటారు. ఆసక్తి గల రైతులు సాయంత్రం 5.30 నుంచి 6.30 గంటల మధ్య ఆయనకు ఫోన్ చేయొచ్చు. డ్రిప్, స్ప్రింకర్లు, పాలీహౌస్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, రాష్ట్ర ఉద్యాన మిషన్ తదితర పథకాల నుంచి తెలుసుకోవడంతోపాటు సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. ఫోన్ చేయాల్సిన నంబర్లు 040–27031431, 040–27031432, 040–27031433.

గుండె చెరువు!

▶ మొదటి పేజీ తరువాయి

అడుగంటిపోయాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి సాధారణ వర్షపాతం నమోదైనా.. అది కేవలం పంటలకు అనువుగా మారిందే తప్ప.. వాగులు, వంకలు ప్రవహించే స్థాయిలో రాకపోవడంతో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు చుక్కనీరూ రాలేదు. మరోవైపు మిషన్ కాకతీయ పేరిట వందలాది చెరువుల్లో పూడికతీత, మరమ్మతులు చేపట్టినప్పటికీ రికార్డుస్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవంతో ఒట్టిపోయాయి. కృష్ణా బేసిన్‌లోని చేవెళ్ల, ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల, యాచారం, షాద్‌నగర్, కొందుర్గు, కేశంపేట, ఇబ్రహీంపట్నం మండలాల్లో వేలాది ఎకరాల ఆయకట్టును స్థిరీకరించే చిన్ననీటి పారుదల ప్రాజెక్టులు జలకళ లేక వెలవెలబోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే కాస్తో కూస్తో నగర శివార్లలోని నీటి వనరులే బాగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న కుంటలు, చెరువులు పొంగిపొర్లాయి. ఇక జంటనగరాల దాహార్తిని తీర్చే హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల్లోకి నీటి నిల్వలు క్రమేణా తగ్గుముఖం పడుతున్నాయి.

నిరుడు ఇదే సమయానికి నిండుకుండను తలపించిన ఈ జలాశయాల్లోకి ఈ సారి కొత్త నీరు అంతంత మాత్రంగానే వచ్చింది. గత నెలలో కుండపోతగా కురిసిన వర్షానికి వరద వచ్చి చేరింది. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సూచనలు చేస్తున్నా..వానదేవుడు మాత్రం మబ్బులు దిగిరాకపోవడంతో ఈ సారి చెరువులు నిండడంకష్టంగానే కనిపిస్తోంది. వానకాలం ముగిసేందుకు మరో నెల రోజులే గడువు ఉన్నందున.. ఆ లోపు వర్షాలు కురిస్తే సరేసరి.. లేకపోతే జిల్లా ప్రజలకు నీటి కష్టాలు తప్పవు.

బీజేపీకి అనుకూల పవనాలు



సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌రావు

సుల్తాన్‌బజార్: రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి అనుకూల పవనాలు వీచనున్నాయని బీజేపీ నగర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం జాంబాగ్‌లోని వీవీ ఫంక్షన్ హాల్‌లో బీజేవైఎం నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న రాంచందర్‌రావు మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీకి మంచిరోజులు రానున్నాయన్నారు.వచ్చే ఎన్నికల్లో నగరంలోని 15 సీట్లలో 10 సీట్లు కైవసం చేసుకుంటామన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని సైతం కైవసం చేసుకుంటామన్నారు. 1980లో యువమోర్చ ఏర్పడిందని, అందులో పనిచేసిన నాయకులు నేడు అగ్ర నాయకులుగా ఉన్నారన్నారు. దేశంలోని యువతకు మంచి మార్గదర్శకం చేసేది బీజేపీయే అన్నారు. టీఆర్ఎస్ పార్టీ దొంగబుజ్జగింపుల్లో కాంగ్రెస్‌ను మించిపోయిందని విమర్శించారు. కులాలను విడగొట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయం చేస్తున్నారని రాంచందర్‌రావు ఆరోపించారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌లోథ మాట్లాడుతూ... భారతదేశంలో 14 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, 15వ రాష్ట్రంగా తెలంగాణలో అధికారం కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పాతబస్తీని ఇద్దరు మినీ పాకిస్తాన్‌గా మార్చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ ముస్లింలకు వ్యతిరేకంకాదని, భారత్‌మాతకు జై కొట్టని దేశద్రోహులకు మాత్రమే వ్యతిరేకమన్నారు. సమావేశంలో రాంచందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటరమణి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, గౌత మ్‌రావు, జితేంద్ర, రామకృష్ణ, నగర అధ్యక్షుడు వినయ్, సిటీ మీడియా సెల్ ఇన్‌చార్జి మల్లారెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు అవినీతి, డ్రగ్స్, ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజులు లాంటి అంశాలపై చేసిన తీర్మానంపై ప్రతిజ్ఞ చేశారు.



మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామంలో మురుగు కాల్వలు నిండిపోయాయి. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9866507624

వైద్యం..దైవాధీనం

- వ్యాపిస్తున్న విషజ్వరాలు
- అందుబాటులో లేని వైద్యులు
- రోగులకు తప్పని ఇబ్బందులు

షాబాద్: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రజలను వెంటాడుతున్నాయి. వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు సమీపంలోని ఆరోగ్యకేంద్రానికి లేదా ఉప కేంద్రానికి సమాచారం అందించాలి. వెంటనే వారు స్పందించి రోగులకు వైద్యపరీక్షలు చేయాలి. కానీ వాటికి విరుద్ధంగా ఆస్పత్రిల్లో సమస్యలు నెలకొంటున్నాయి. వివరాల్లోకి వెళ్లితే.. షాబాద్ మండలంలోని చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టరు వారానికి ఒక్కరోజు లేదా రెండు రోజులు తప్పా విధులకు హాజరుకావడంలేదు. డాక్టర్ లేకపోవడంతో ప్రజలు, రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రాథమిక ఆస్పత్రుల్లో ఇద్దరు వైద్యులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ఓ వైపు జిల్లా అధికారులు చెబుతుంటే... మరోవైపు చందనవెల్లి డాక్టర్ సమయ పాలన లేకుండా ఇష్టానుసారంగా విధులకు వస్తున్నారని రోగులు చెబుతున్నారు. వచ్చినరోజు ఉదయం 11 గంటలకు వచ్చి, మధ్యాహ్నం 2 గంటలకే వెళ్లిపోతారన్నారు. దీంతో రోగులకు వైద్యం కరువైంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి వెంటనే డాక్టర్లను నియమించాలని కోరుతున్నారు.



చందనవెల్లిలోని ఆస్పత్రి



డాక్టర్ కోసం ఎదురుచూస్తున్న రోగులు

కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు...

జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు ప్రజలకు ప్రజారోగ్యం అందుబాటులో ఉండాలని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. చందనవెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిస్థితి అధికారులు చెబుతున్న పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఎన్నిక

మొయినాబాద్: మొయినాబాద్ గ్రామ పంచాయతీ జీవవైవిధ్య యాజమాన్య కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జీవవైవిధ్య యాజమాన్య కమిటీ చైర్ పర్సన్‌గా సర్పంచ్ జీనత్‌బేగం, సభ్య కార్యదర్శిగా సి.సుదర్శన్, మహిళా సభ్యురాలు బీపాషా, సభ్యులు కె.శ్రీనివాస్, ఎస్.సంజయ్‌కుమార్, ఎస్.కృష్ణ, స్వప్న ఎన్నికయ్యారు.



సమావేశమైన నూతన జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యులు

పర్యావరణాన్ని కాపాడాలి

మొయినాబాద్: వినాయక ఉత్సవాల సందర్భంగా అందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని కాపాడాలని వార్డు సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మట్టి విగ్రహాలను కొనుగోలు చేశారు.



మట్టి విగ్రహాలను కొనుగోలు చేస్తున్న సురేందర్‌గౌడ్

హాస్టల్ ప్రారంభించాలని వినతి

షాబాద్: మోడల్ పాఠశాలలో బాలికల హాస్టల్‌ను ప్రారంభించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాపోల్ నర్సింలు పేర్కొన్నారు. మంగళవారం మోడల్ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రబియా సుల్తానకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మళి నరేందర్, ఉపాధ్యక్షుడు రవిందర్, అబ్రహం, తాళ్లపల్లి మల్లేష్ పాల్గొన్నారు.

రూ.19 లక్షలతో పనులు షురూ

- 'సాక్షి' కథనంతో స్పందించిన ప్రభుత్వం
- కొత్త కాంట్రాక్టర్‌కు అప్పగింత

మొయినాబాద్ రూరల్: మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మాణం అసంపూర్తిగా ఉందని విద్యార్థులకు 'చెట్లే ఆధారం' అనే శీర్షిక గత శుక్రవారం సాక్షిలో ప్రచురించడంతో స్పందించిన అధికారులు ఈ పాఠశాలలో అసంపూర్తిగా అదనపు గదుల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ అదనపు గదుల నిర్మాణానికి గతంలో మొదటి కాంట్రాక్టర్‌కు అప్పగించారు. కానీ ఆ కాంట్రాక్టర్ గదుల నిర్మాణం పనులను అసంపూర్తిగా వదిలేయడంతో ఈ పనులను రెండో కాంట్రాక్టర్‌కు రూ.19 లక్షలతో పనులను అప్పగించినట్లు కాంట్రాక్టర్ రంగారెడ్డి పేర్కొన్నారు.



పనులను తిరిగి ప్రారంభించిన అధికారులు

టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి

షాబాద్: టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. షాబాద్ మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ కార్యాలయంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 28న సోమవారం తుక్కుగూడలో రైతు పంచాయతీ కార్యాక్రమం ఉందని రైతులందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి నాయకులు నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, మహేష్, రాము, రాజేందర్‌రెడ్డి, కిరణ్, హరీష్ తదితరులున్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

నూతన కమిటీ ఎన్నిక

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల ఓబీసీ మోర్చ నూతన అధ్యక్షుడిగా బుల్కాపురం గ్రామానికి చెందిన పంతం మల్లేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మిర్జాగూడ గ్రామానికి చెందిన హెచ్.రాంసింగ్‌లను ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక అతిథిగృహంలో మంగళవారం బీజేపీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ఏనుగు నర్సింహారెడ్డి, ఎల్వర్తి ఎంపీటీసీ రాములుగౌడ్, బీజేపీ పార్టీ ఉపాధ్యక్షుడు కాకర్లరాజేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చేవెళ్ల జైరాంరెడ్డి మండల యువ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నర్సింలు, అశోక్, ప్రభాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి హరీష్‌చారి, కుమార్, అమరేందర్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సరుకులు ఇవ్వడం లేదు



రేషన్ షాపుల్లో వేలి ముద్రలు ఈపాస్ మిషన్‌కు ట్యాలీ కాకపోవడంతో లబ్ధిదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రభుత్వం పౌరసరఫరా శాఖలో మార్పులు తెచ్చేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టింది. కానీ కొన్ని గ్రామాల్లో వేలి ముద్రలు సరికాకపోవడంతో సరుకులు ఇవ్వడంలేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నారు. వేలి ముద్రలు ట్యాలీ కాని వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలి.

- గడ్డం అంజిరెడ్డి, సురంగల్, మొయినాబాద్ రూరల్

యూనానీ ఆస్పత్రి తెరవాలి



మహాలింగపురం గ్రామంలో ఉన్న యూనానీ ఆస్పత్రి తెరుచుకోవడం లేదు. యూనానీ డాక్టర్‌ను వెంటనే నియమించి రోగులకు మందులు అందుబాటులోకి తీసుకరావాలి. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- లక్ష్మినర్సింహారెడ్డి, మహాలింగపురం, శంకర్‌పల్లి

మరిన్ని జోన్ వార్తలు 14వ పేజీలో

రంగారెడ్డి | బుధవారం | ఆగస్టు | 23 | 2017 సాక్షి

చందా దందాలను సహించం

సాక్షి, సిటీబ్యూరో:

కమిషనర్ మహేందర్‌రెడ్డి

- గణేష్ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు
- సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు




సిటీ పోలీసులకు అత్యంత కీలక ఘట్టంగా భావించే గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో అధికారులు అత్యంత అప్రమత్తమయ్యారు. గణేష్ ఉత్సవ కమిటీతో పాటు మండప నిర్వాహకులతో తరచూ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చందాల వసూళ్ల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బందోబస్తు చర్యల్లో నిర్లక్ష్యానికి తావివ్వద్దని, సున్నిత ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. గణేష్ మండప నిర్వాహకులు పోలీసులు నిర్దేశించిన ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. అత్యంత సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలు ఎక్కువగా ఉన్న దక్షిణ, పశ్చిమ, తూర్పు మండలంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు నిఘా, గస్తీ పెంచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగర వ్యాప్తంగా తనిఖీలు, సోదాలు నిర్వహించాలన్నారు. గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా టపాసులు కాల్చడంపై ఆంక్షలు విధించారు. రహదారులు, బహిరంగ ప్రదేశాల్లో టపాసులు కాల్చడాన్ని నిషేధిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలాంటి ఏమరుపాటు, నిర్లక్ష్యానికి తావిచ్చినా ఉపేక్షించేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. మరోపక్క పోలీసుస్టేషన్లు, డివిజన్ల వారిగా ఉన్న సిబ్బంది, అవసరమైన అదనపు బలగాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. ఉత్సవాలు ప్రడడారంభమయ్యేలోపు మరిన్ని విడతల్లో ఈ తరహా సమావేశాలు నిర్వహించనున్నారు. టాస్క్‌ఫోర్స్, స్పెషల్‌బ్రాంచ్, డిటెక్టివ్ విభాగం, సిటీ సెక్యూరిటీ వింగ్ తదితర విభాగాలకు చెందిన పోలీసులు నిర్వర్తించాల్సిన విధులను ఎప్పటికప్పుడు నిర్దేశిస్తున్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసిన తరవాత ఉత్సవాలు జరిగే పన్నెండు రోజులూ ఆ ప్రాంతాలను బాంబు స్క్వాడ్ నిపుణులు, డాగ్ స్క్వాడ్ ప్రతి రోజూ రెండు సార్లు చొప్పున తనిఖీ చేయనున్నాయి. గణేష్ ఉత్సవాలకు చందాల వసూలు పేరుతో ఎవరైనా దౌర్జన్యాలకు దిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

ప్రేమ విఫలమై.. విద్యార్థి ఆత్మహత్య

లింగోజిగూడ: యువతి తన ప్రేమను నిరాకరించిందని వనస్థాపానికిలోనైన బీటెక్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్‌కు చెందిన సాయికిరణ్(20) ఎల్‌బీనగర్ మసీదు గల్లీలో తన స్నేహితులతో కలిసి ఉంటూ, మహావీర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. అతను ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. సదరు యువతి అతని ప్రేమను తిరస్కరించడంతో మనస్థాపానికి లోనైన సాయికిరణ్ సోమవారం అర్ధరాత్రి ఇంటిపై ఉన్న స్టోర్ రూంలోకి వెళ్లి ఊరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం దీనిని గుర్తించిన స్నేహితులు నారాయణగూడలో ఉంటున్న అతడి సోదరుడికి సమాచారం అందించారు. అతను సంఘటనాస్థలానికి చేరుకుని మృతుడి బ్యాగుల్లో గాలించగా ప్రేమ విషయం వెల్లడయ్యింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నర్సింహ్మా తెలిపారు.

కేసు..తిరకాసు

- బైక్ చోరీ కేసులో పోలీసుల తత్సారం
- పరిధుల పేరుతో వివాదం
- నెల రోజులుగా కేసు నమోదు చేయని వైనం



బైక్‌ను చోరీ చేస్తున్న దొంగ

రాంగోపాల్‌పేట్: నగర పోలీసు వ్యవస్థను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళుతున్నట్లు ముఖ్యమంత్రి నుంచి పోలీసు బాస్‌ల వరకు ఊదరగొడుతూనే ఉన్నారు. అయితే క్షేత్రస్థాయి అధికారులు మాత్రం అందుకు తగినట్లుగా స్పందించడం లేదు. ఒక బైక్ చోరీకి గురై 35 రోజులు గడిచినా పరిధుల పేరుతో రెండు పోలీస్ స్టేషన్లకు చెందిన అధికారులు బాధితుడిని తిప్పుకుంటూనే ఉన్నారు. సదరు దొంగ మాత్రం చోరీ చేసిన వాహనంపైనే దర్జాగా తిరుగుతూ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. కేసు రిజిష్టర్ చేయకపోగా బాధితుడినే దొంగగా అనుమానిస్తు న్నారు. వివరాల్లోకి వెళితే....లాలాపేట్‌కు చెందిన శివ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ఓ స్టాల్‌లో పనిచేస్తున్నాడు. జూలై 16న అతను 10 నంబర్ ప్లాట్ ఫాం సమీపంలోని రైల్వే స్టాఫ్ ఫ్రీ పార్కింగ్‌లో తన పల్సర్ బైక్‌ను (టీఎస్ 03ఈబీ 8307)పార్కింగ్ చేశాడు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అతడి బైక్ ను ఎత్తుకెళ్లాడు. ఈ విషయం సీసీ టీవీ పుటేజీలో స్పష్టంగా రికార్డయ్యి ంది. దీంతో బాధితుడు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్ల గా అది తమ పరిధిలోకి రాదని గోపాలపురం పోలీసులకు ఫిర్యా దు చేయాలని సూచించారు. బాధితుడు గోపాలపురం డీఎస్సై శంకర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయగా అది తమ పరిధి కాదని చెప్పాడు. దీంతో అతను రెండు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతుండగా గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేయబోమని వివరాలు తీసుకుని, బండి దొరికితే ఇచ్చేస్తామని చెప్పారు. ఎఫ్ఐఆర్ మాత్రం నమోదు చేయలేదు.

దొంగిలించిన వాహనంపై స్నాచింగ్‌లు

దొంగిలించిన వాహనంపై దొంగ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నాడు. ఈ నెల 21న లాలాగూడ పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ మహిళ నడుచుకుంటూ వెళుతుండగా సదరు వాహనంపై వచ్చిన వ్యక్తి ఆమె మెడలో గొలుసు లాక్కుని పోయాడు. వాహనం నంబర్ ఆధారంగా లాలాగూడ పోలీసులు శివను పిలిపించి నీవే చైన్ స్నాచింగ్ చేశావని చెప్పడంతో అతను ఆందోళనకు గురయ్యాడు. అసలే బైక్ పోగొట్టుకుని బాధపడుతున్న అతడిని స్టేషన్‌కు పిలిపించి నిందితుడి లాగా ఫోటోలు తీసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

వేధింపులకు పాల్పడుతున్న యువకుడి రిమాండ్

లింగోజిగూడ: ప్రేమ పేరుతో బాలికను వేధిస్తున్న ఓ యువకుడిని ఎల్‌బీనగర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఐ నర్సింహ్మా కథనం ప్రకారం.. ఎన్టీఆర్‌నగర్ ఫెజ్–2కు చెందిన బాలికను భరత్‌నగర్‌కు చెందిన యాకుబ్ గత ఏడాదిగా ప్రేమపేరుతో వేధిస్తున్నాడు. పెళ్లి చేసుకోవాలఏని వెంటపడుతుండటంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు దొంగల అరెస్టు

రూ.4లక్షల సొత్తు స్వాధీనం...



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ భుజంగరావు



స్వాధీనం చేసుకున్న బైక్‌లు

కేపీహెచ్‌బీకాలనీ: వరుస చోరీలకు పాల్పడుతూ తప్పించుకుతిరుగుతున్న ఇద్దరు జేబుదొంగలు, ఒక గజ దొంగను కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ. నాలుగు లక్షల విలువైన బంగారు ఆభరణాలు, బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కూకట్‌పల్లి ఏసీపీ భుజంగరావు, సీఐ కుషాల్కర్, డీఐ బాలక్రిష్ణ మంగళవారం వివరాలు వెల్లడించారు. స్థానిక క్రైమ్ పోలీసులు రాత్రి వేళల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా కేపీహెచ్‌బీకాలనీలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మందాల ఇంద్రసేనారెడ్డి, సయ్యద్ తాజుద్దీన్, షేక్‌బాబాలను అదుపులోకి తీసుకునికి విచారించగా ఇంద్రసేనారెడ్డిని గజ దొంగగా గుర్తించారు. అతడిపై కూకట్‌పల్లి, మియాపూర్, ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌ల పధిలో పలు చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు. గత ఫిబ్రవరిలో బాలానగర్ పోలీసులు అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా ఇటీవలే బయటికి వచ్చాడన్నారు. అతడి నుంచి రూ.3.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నాలుగు బైక్‌లు, ఒక టీవీ, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బస్సుల్లో ప్రయాణికుల నుంచి సెల్‌ఫోన్లు, పర్సులను దొంగిలిస్తున్న సయ్యద్ తాజుద్దీన్‌పై ఐదు కేసులు ఉన్నట్లు తెలిపారు. అతడి నుంచి రూ.35వేలు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. బ్యాగ్‌లు, పర్సులు, నగదు దొంగిలించే షేక్ బాబాపై కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో నాలుగు కేసులు నమోదుకాగా అతని వద్ద నుంచి రూ. 10వేలు స్వాధీనం చేసుని రిమాండ్‌కు తరలించారు. దొంగలను అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు. ఒక కానిస్టేబుల్, హోంగార్డులకు రివార్డులను అందజేసినట్లు పేర్కొన్నారు.

భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు జైలు

అమీర్‌పేట: భార్య బలవన్మరణానికి కారకుడైన భర్తకు నాంపల్లి ఏడవ మెట్రో పాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఐదేళ్ల జైలు, రూ. వెయ్యి జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. బోరబండ బంజారానగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్, బోజగుట్టకు చెందిన శ్రావణి దంపతులు. మద్యా నికి బానిసైన ప్రవీణ్ తరచూ తాగివచ్చి భార్యను శారీరకంగా, మానసికంగా హింసిం చేవాడు. అతడి వేధింపులు భరించలేక 2014 మే 31న ఆమె నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తీవ్రంగా గాయపడిన శ్రావణి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరుసటి రోజు మృతి చెందింది. నిందితుడు కుమార్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీసు లు కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

ఇద్దరు దొంగల అరెస్టు

60 తులాల బంగారం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న రైల్వే పోలీసులు

అడ్డగుట్ట: రైళ్లలో ప్రయాణికుల దృష్టి మరల్చి బంగార ఆభరణాలు ఎత్తుకెళుతున్న ఇద్దరు వ్యక్తులను జీఆర్‌పీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రైల్వే ఇన్‌చార్జి ఎస్పీ రాజేంద్రప్రసాద్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. హర్యానాకు చెందిన రోషన్ లాల్, రణధీర్ అనే వ్యక్తులు రద్దీగా ఉండే రైళ్లలో ప్రయాణికులను టార్గెట్ చేసుకుంటారు. సిగ్నల్స్ వద్ద రైలు ఆగగానే మహిళల మెడలో నుంచి బంగారు గొలుసులు లాక్కొని దూకి పరారయ్యేవారు. దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో మరో ఇద్దరితో కలిసి దొంగతనం చేసి పారిపోయారు. నిజామాబాద్‌లో చోరీసొత్తును అమ్మేందుకు ప్రయత్నిస్తున్న రోషల్, రణధీర్‌లను నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 60 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు, పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో మోసం

నిందితులపై కేసు నమోదు

లింగోజిగూడ: ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను నమ్మించి మోసం చేసిన వ్యక్తులపై ఎల్‌బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఓ వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. ఎస్‌ఐ నర్సింహ్మా కథనం ప్రకారం... కర్మన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన సుమతికి గత ఏడాది మీర్‌పేట లెనిన్‌నగర్‌కు చెందిన సుధాకర్ పరిచయమయ్యాడు. తనకు తెలిసిన మోహన్‌రావు అనే వ్యక్తికి ముఖ్యమంత్రి దగ్గరి బంధువని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాడని నమ్మించి సుమతికి అతడిని పరిచయం చేశాడు. అనంతరం మోహన్‌రావు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమెను నమ్మించి నాగోలు స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో రెండు సార్లు కలిసి రూ.9లక్షలు తీసుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోగా, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. సుధాకర్, మోహన్‌రావు, నగేష్, వినోద్, శరత్‌తో పాటు మరో వ్యక్తి తన వద్ద డబ్బులు కాజేసినట్లు గుర్తించిన బాధితురాలు ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సుధాకర్ అనే వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నారు.

ఆరుగురికి జైలు

కాచిగూడ: వివిధ కేసుల్లో ఆరుగురు వ్యక్తులకు న్యాయస్థానం 3రోజుల జైలు శిక్ష విధించినట్లు కాచిగూడ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ ఎస్‌ఐ, హోంగార్డు పట్ల దురుసుగా వ్యవహరించి విధులకు అటంకం కల్పించిన చత్రినాక శివగంగానగర్ ప్రాంతానికి చెందిన ప్రేమ్‌దాస్, శ్రీహరి,, మద్యం మత్తులో పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న గోల్నాక ప్రాంతానికి చెందిన వెంకటేష్, కృష్ణానగర్ ప్రాంతానికి చెందిన శివశంకర్,, నింబోలిఅడ్డకు చెందిన సాయిప్రసాద్, ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనానికి ప్రయత్నించిన ఫలక్‌నుమా మహ్మద్ అబ్దుల్ హఫీజ్‌లను కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం




అభిషేక్ ఠాగూర్, ఆకాష్ మృతదేహాలు

నాచారం: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందిన సంఘటన మంగళవారం నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఓల్డ్ మల్లాపూర్‌కు చెందిన అభిషేక్ ఠాగూర్(19) మెకానిక్‌గా పని చేసేవాడు. పిట్టలబస్తీకి చెందిన తన స్నేహితుడు ఆకాష్ (12)తో కలిసి మంగళవారం బైక్‌పై మల్లాపూర్ ప్రధాన రోడ్డు మీదుగా వెళుతుండగా మోడి ఆపార్టు మెంట్ సమీపంలో మినీలారీని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నిస్తూ డివైడర్‌కు ఢీ కొని కిందపడ్డారు. లారీ వెనక చక్రం అభిషేక్ మీదుగా వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు.తీవ్రంగా గాయపడిన ఆకాశ్‌ను నాచారం ప్రసాద్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ లక్ష్మణ్ అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాశావికం

కూతుళ్లతో కలిసి కోడలికి వాతలు పెట్టిన అత్త

గోల్కొండ : తన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఓ అత్త గర్భవతి అయిన కోడలికి వాతలు పెట్టిన సంఘటన గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగికి చెంగిన వహీదా ఫాతిమాకు, లంగర్‌హౌజ్ హాషమ్ నగర్‌కు చెందిన ఆజమ్ వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు కాగా వహీదా ఫాతిమా ప్రస్తుతం గర్భవతి. వారు అక్బర్‌పురాలో ఆజమ్ తల్లి ఖమర్ ఇంట్లో ఉంటున్నారు. వహీదా ఫాతిమా ఆ ఇంటిని తన పేరున రాయాలని కోరుతుండటంతో అత్తా కోడళ్ల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. సోమవారం రాత్రి వహీదా అత్తా ఖమర్ ఆడపడులు యాస్మి, యూసుఫా, మరిది హమీద్ తదితరులు అక్బర్‌పురాలో ఒంటరిగా ఉన్న వహీదా వద్దకు వచ్చారు. ఆజమ్‌కు విడాకులు ఇవ్వాలని లేని పక్షంలో అంతు చూస్తామని బెదిరించారు. వారి మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో ఖమర్ తమ కూతుళ్లతో కలిసి ఇనుప రాడ్డును కాల్చి వహీదా కాళ్లు, చేతులపై వాతలు పెట్టింది. బాధితురాలు లంగర్‌హౌజ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వహీదా ఇల్లు గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున కేసును గోల్కొండ పీఎస్‌కు బదిలీ చేశారు.

రెండేళ్ల చిన్నారిపై లైంగికదాడి

పహాడీషరీఫ్: రెండేళ్ల చిన్నారిపై ఓ యువకుడు లైంగికదాడికి పాల్పడిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లా నారాయణ పేటకు చెందిన దంపతులు తుక్కుగూడలోని ఓ థియేటర్‌లో పని చేస్తున్నారు. వారికి ఒక కుమార్తె ఉంది. అదే థియేటర్‌లో పని చేస్తున్న నాగర్‌కర్నూల్‌కు చెందిన నర్సింహ్మా(19) అనే యువకుడు ఈ నెల 13న చిన్నారిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలికకు రక్తస్రావం కావడంతో గుర్తించిన తల్లిదండ్రులు నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా లైంగికదాడి జరిగినట్లు వైద్యులు పేర్కొన్నారు. పోలీసులు నిందితుడిపై నిర్భయ, అత్యాచారం కేసులు నమోదు చేశారు.

గ్రాంట్ల పేరుతో ‘టెండర్’

- ప్రభుత్వ రంగ సంస్థ నుంచి రూ.5.5 లక్షలు స్వాహా
- నిందితుడిని అరెస్టు చేసిన సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు



సీసీఎస్ స్లగ్...

సాక్షి, సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ ఇప్పిస్తానంటూ ప్రభుత్వ రంగ సంస్థకు రూ.5.5 లక్షల టోకరా వేసిన నిందితుడిని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోకు చెందిన అంజద్ సోహైల్ అహ్మద్ ఢిల్లీ కేంద్రంగా ఈ మోసానికి పాల్పడ్డాడని, అతడిపై గుజరాత్‌లోనూ కేసులు ఉన్నట్లు డీసీపీ అవినాష్ మహంతి మంగళవారం తెలిపారు. అంజద్ ఆన్‌లైన్‌లో టెండర్247.కామ్ పేరుతో వెబ్‌సైట్ ఏర్పాటు చేశాడు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మానవ వనరుల అభివృద్ధి సంస్థకు (హెచ్‌ఆర్డీ) తాము అనుబంధంగా పని చేస్తున్నామని, తమ వద్ద రిజిస్టర్ చేసుకుంటే వివిధ టెండర్ల సమాచారంతో పాటు గ్రాంట్లు సైతం ఇప్పిస్తామంటూ ప్రచారం చేసుకున్నాడు. దీనికి ఆకర్షితులైన బంజారాహిల్స్‌లోని ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.శ్రీనివాస్ రఘు తన సంస్థ తరపున రూ.17 వేలు చెల్లించి రిజిస్టర్ చేసుకున్నాడు. హెచ్‌ఆర్డీ ఆధీనంలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ స్టడీస్ అందించే గ్రాంట్‌కు సంబంధించిన టెండర్లు ఉన్నాయంటూ అంజద్ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచాడు. దీంతో తెలంగాణ, ఏపీలకు ఉమ్మడిగా పని చేస్తున్న ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ (ఏపీపీసీ) ఈఎండీ కింద రూ.లక్ష చెల్లించేందుకు సిద్ధమై అంజద్‌ను సంప్రదించింది. తన భార్య బ్యాంకు ఖాతా వివరాలు ఇచ్చిన నిందితుడు అందులో నగదు జమ చేయించుకున్నాడు. రాష్ట్రంలోని సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, మెదక్ జిల్లా కేంద్ర పథకాల అమలుకు సంబంధించిన టెండర్ ఏపీపీసీకే దక్కిందని నమ్మించి రూ.2.27 కోట్లు పొందడానికి రూ.4.44 లక్షలు గ్యారెంటీగా చెల్లించాలని చెప్పాడు. దీంతో ఏపీపీసీ తరపున శ్రీనివాస్ ఆ మొత్తాన్ని జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రాబ్యాంక్ నుంచి నిఫ్ట్ పద్ధతిలో అంజద్ చెప్పిన ఖాతాలోకి జమ చేశాడు. అయితే ఈ ఖాతాపై అనుమానం వ్యక్తం చేస్తూ బ్యాంకు అధికారులు ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్‌కు ఈ–మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడంతో దీనిపై ఆరా తీసిన ఏపీపీసీ అధికారులు జరిగిన మోసం తెలుసుకుని సీసీఎస్ ఆధీనంలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ కేసీఎస్ రఘువీర్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ జి.శంకర్‌రాజు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్న నేపథ్యంలో ఇలాంటి నేరాలే చేసిన ఆరోపణలపై అంజద్‌ను గుజరాత్‌లోని అడాల్జ్ పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో అక్కడికి వెళ్లిన బృందం నిందితుడిని పీటీ వారెంట్‌పై అరెస్టు చేసి సిటీకి తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించింది.

మర్యాదపూర్వక భేటీ



శ్రీలంకకు చెందిన డాక్టర్ చందనా జయవర్ధనేతో సమావేశమైన విశ్వవిద్యాలయం అధికారులు

రాజేంద్రనగర్: శ్రీలంకకు చెందిన పెరడీనియా విశ్వవిద్యాలయం, వ్యవసాయ విస్తరణ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చందనా జయవర్ధనే మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వి.ప్రవీణ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. వ్యవసాయ విద్యారంగంలో కలిసి పని చేయడానికి ఉన్న అవకాశాలపై చర్చించారు. ఫిబ్రవరిలో శ్రీలంకలో విస్తరణ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఫ్యాకల్టీ పరస్పర మార్పిడి అవకాశాలపై చర్చించారు. రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన యూజీ, పీజీ విద్యార్థులు కోర్సు వర్కు, పరిశోధనకు సంబంధించిన సహకారం అందించనున్నామన్నారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య వివిధ అంశాలకు సంబంధించి ఎంఓయూపై చర్చించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డాక్టర్ కె.ఆనంద్‌సింగ్, డాక్టర్ వెంకురెడ్డి, డాక్టర్ ఎం.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

26, 27 తేదీల్లో ఆగస్టు ఫెస్ట్



పంజగుట్ట: హైదరాబాద్ నగరం పెట్టుబడులకు కేంద్రంగా మారిందని, ఎన్నో కొత్త పరిశ్రమలు నగరానికి వస్తున్నాయని ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ నెల 26, 27వ తేదీల్లో గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బి)లో నిర్వహించనున్న ‘ది ఆగస్టు ఫీస్ట్’ కరపత్రాన్ని, పోస్టర్‌ను ఆయన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాలా కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడేళ్లలో నగరంలో సుమారు 2500 పైగా కొత్త పరిశ్రమలు వచ్చాయన్నారు. హైదరాబాద్‌కు సామర్థ్యం మేరకు ఇంకా రావల్సి ఉన్నట్లు తెలిపారురు. గత ఐదేల్లుగా నిర్వహిస్తున్న ఆగస్టు ఫీస్ట్ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రయోజనకరంగా ఉందని, ఈ సంవత్సరం కూడా కొత్త పరిశ్రమల రంగంలో స్టార్టప్ చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా వ్యాపారంలోకి రావాలనుకునే వారు ఒకచోట చేరి నిపుణుల అనుభవాలను పంచుకోవచ్చునన్నారు. గుత్తా జ్వాల మాట్లాడుతూ .. క్రీడలతో ఫిట్‌గా ఉండడమే కాకుండా వారి మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుందన్నారు. క్రీడల్లో రాణించాలనుకునే వారికి, క్రీడా రంగంలో వ్యాపారం చేయాలనుకునే వారికి ఈ ఫీస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్పోర్ట్ కార్నీవాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆగస్టు ఫీస్ట్ కో–ఫౌండర్ ఆది వేమూరు మాట్లాడుతూ.. 2013లో ఆగస్టు ఫీస్ట్ ప్రారంభించామని, అప్పుడు 500 మంది రాగా 2016లో 10000 మంది కొత్తగా పారిశ్రామిక రంగంలోకి రావాలనుకునే వారు ఫీస్ట్‌ను ఉపయోగించుకున్నట్లు తెలిపారు.

ఆయుధాలకు యునిక్ కోడ్

- వివరాలు సేకరించాలని రాచకొండ సీపీ ఆదేశం
- డాటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయనున్న అధికారులు

సాక్షి, సిటీబ్యూరో: రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో సాయుధులు ధరించే ఆయుధాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ కోడ్)ను కేటాయించనున్నారు. ఇతర ప్రాంతాల్లో నేరం జరిగిన సందర్భాలతో పాటు ఇతర నగరాలకు వెళ్లినప్పుడు అక్కడి పోలీసులు చేసిన దాడుల్లో ఆయుధాలతో వ్యక్తులు పట్టుబడుతుండటం...వీరికి ఆయుధ లైసెన్స్ ఉందా అని తెలుసుకునేందుకు చాలా సమయం తీసుకుంటుండడంతో ఆయా కేసుల్లో పురోగతి ఉండటం లేదు. పోలీసు దాడుల్లో పట్టుబడిన వారికి ఆయుధ లైసెన్స్ ఉన్నా వారి చెరలోనే కొంతకాలం పాటు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఈ అవరోధాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం రాచకొండ పోలీసులు నేషనల్ డేటాబేస్ ఆన్ ఆర్మ్స్ లైసెన్స్(ఎన్‌డీఏఎల్)లో నిక్షిప్తం చేసేందుకు సాయుధుల వివరాలను పొందుపరిచేందుకు వారి డేటాను సేకరించాలని పోలీసు కమిషనర్ మహేష్ భగవత్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు సేకరించిన పూర్తి సమాచారాన్ని పంపడంతో పాటు మరికొంత మంది ఉంటే వారి ఆయుధాల సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈ డేటాను ఎన్‌డీఏఎల్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా ఆయుధ యజమానులకు ‘ఆధార్’ నంబర్ మాదిరిగానే విశిష్ట గుర్తింపు సంఖ్యను కేంద్రం జారీ చేయనుంది. దీనిని ఆయుధదారులకు తెలపడంతో వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన సమయాల్లో ఒకవేళ పోలీసులు పట్టుకున్నా లైసెన్స్ కోడ్ నంబర్ చెబితే ఆన్‌లైన్‌లోనే చెక్‌చేసి సజావుగా ఉంటే వదిలిపెట్టే అవకాశముంది. చాలా నేరాల్లో సాయుధులను గుర్తించడంలో ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

పేకాటలో సర్వం కోల్పోయి..

వ్యక్తి ఆత్మహత్య



గంగిరాజు మృతదేహం

బంజారాహిల్స్: పేకాటలో డబ్బులు పోగొట్టుకొని దివాళా తీసిన ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన గంగిరాజు(35) జూబ్లీహిల్స్ రోడ్ నెం. 66లోని ఓ ప్లాట్‌లో వాచ్‌మెన్‌గా పని చేసేవాడు. రెండేళ్ల క్రితం పేకాటలో డబ్బులు పోగొట్టుకున్న అతను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో మద్యానికి బానిసగా మారిన అతను జీవితంపై విరక్తి చెంది మంగళవారం మధ్యాహ్నం సమీపంలోని పార్కులో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కన్న కొడుకు కిడ్నాప్‌నకు యత్నం

నిందితుడి అరెస్ట్

మల్కాజిగిరి: పోషించడం చేతకాక కుమారుడిని అత్తమామల వద్ద వదిలిపెట్టిన ఓ తండ్రి మామ పింఛన్ డబ్బుల కోసం కన్న కొడుకునే కిడ్నాప్ చేసేందుకు యత్నించాడు. మల్కాజిగిరి పోలీసులు కోర్టు ఆదేశాలతో నిందితుడిని అరెస్టు చేశారు.ఎస్‌ఐ రమేష్ కథనం ప్రకారం...నేరెడ్‌మెట్‌కు చెందిన కిషోర్, గౌతంనగర్‌కు చెందిన సంధ్యారాణి దంపతులకు కుమారుడు అనంతసాయి(8)ఉన్నాడు. చిన్నతనంలోనే కుమారుడిని పెంచలేమని వారు అనంతసాయిని తాత వెంకటాచారి, అమ్మమ్మ పద్మావతి వద్ద వదలిపెట్టారు. కిషోర్ విశ్రాంత ఉద్యోగి వెంకటారి వద్దకు వచ్చి తరచూ డబ్బులు తీసుకెళ్లేవాడు. తన అవసరాలకు డబ్బులు ఇవ్వడం లేదన్న కోపంతో కొడుకును తనకు ఇచ్చేయాలని అత్తమామలపై ఒత్తిడి చేయడంతో గత ఏడాది వెంకటాచారి కోర్టును ఆశ్రయించాడు. ఈ ఏడాది మే నెలలో కోర్టు వెంకటాచారి గార్డియన్‌గా ఉంటూ మనవడిని పెంచుకోవచ్చునని ఆదేశాలు ఇచ్చింది. అయితే జూన్ 30న కిషోర్ వెంకటాచారి ఇంటి కి వచ్చి కొడుకును ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించాడు. దీనిపై వెంకటాచారి కోర్టులో ఫిర్యాదు చేయడంతో కిషోర్‌ను అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో మంగళవారం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఏడో వేతన సవరణ అమలు చేయాలి

పంజగుట్ట: ఏడో యూజీసీ వేతన సవరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధన సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఆరో వేతన స్కేలులో ఎన్నో అవకతవకలున్నాయని ఆరోపించారు. కొత్త వేతన స్కేలు అమలులో వందశాతం ఆర్థిక చేయూతను కేంద్రమే భరించాలని డిమాండ్ చేశారు. పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. వేతన స్కేలు కాంట్రాక్ట్, గెస్ట్ అధ్యాపకులకు కూడా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘం నాయకులు యాదయ్య, డాక్టర్ కిశోర్‌కుమార్, గిరిధర్, గీతాలక్ష్మీ పట్నాయక్, ప్రవీణ్ కుమార్, సూర్యనారాయణ, మధుసుధన్, భారతి, రాధిక, మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మిస్టర్ అండ్ మిస్..



ప్రముఖ ఫిల్మ్ అకాడమీ గ్లిట్టర్స్ ఆధ్వర్యంలో మిస్టర్ అండ్ మిస్ ఇండియా-2017 ఆడిషన్స్ మంగళవారం సెక్రటేరియట్ వద్ద గల అమృత కాజిల్ హోటల్‌లో ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎంపికలు సిటీతో పాటు దేశంలో అన్ని ప్రధాన నగరాల్లో నిర్వహించారు. పలువురు యువతలు ఇందులో తమ ప్రతిభను పరీక్షించుకున్నారు. ఫైనల్స్‌ను ఈనెల 24న ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. - సాక్షి, సిటీబ్యూరో





హుస్సేన్ సాగర్‌లో ఆనంద విహారం



షికారు.. హుషారు..

భాగ్యనగరానికి కంఠాభరణంగా భాసిల్లుతున్న ట్యాంక్‌బండ్ అందాలు పర్యాటకులను ఫిదా చేస్తున్నాయి. సాగర్ అలలపై షికారు చేయమంటున్నాయి. భాగమతి విందుకు సిద్ధమంటోంది. ఖైరున్నిసా పార్టీ చేసుకోమంటోంది. భగీరథి బుద్ధుడి చరిత్రను చెబుతానంటోంది. వీరంతా ఎవరనుకుంటున్నారా..! హుస్సేన్ సాగర్‌లో షికారు చేసే బోట్లు.. అలలపై ఆనందాలను పంచే ఏర్పాట్లు. హైదరాబాదులో 'సాగర్ షికారు'ను పర్యాటకులు ఇష్టపడుతున్నారు. దీంతో టీఎస్‌టీడీసీ అధునాతన బోట్లను తిప్పుతోంది. వీటిలో ఓక్కో బోటుకు ఓ ప్రత్యేకత ఉంది.
- సాక్షి,సిటీబ్యూరో

ఖైరున్నీసా

క్రూయిజ్ ఎంటర్‌టైన్‌మెంట్ బోటు

సీటింగ్: 100
వినియోగం: వివాహనంతరం నిర్వహించే విందులకు
ప్రత్యేకత: ఏసీ రెస్టారెంట్, ఏసీ డైనింగ్ హాల్
చార్జి: రూ.15 వేలు
సమయం: రాత్రి 9 నుంచి 11 గంటల వరకు
- ప్రతి రెండు గంటలకు రూ.8 వేలు (ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు)
- సాయంత్రం 6 నుంచి 9 వరకు డ్యాన్స్, అండ్ సాంగ్స్ వంటి వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి రూ.100 చెల్లించాలి. పిల్లలకు రూ.70 ఛార్జి చేస్తారు. దాదాపు 40 నిమిషాలు సాగర్ అందాలను చుట్టిరావొచ్చు.





తారామతి

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 50
వినియోగం: బుద్ధవిగ్రహం వీక్షణ
ప్రత్యేకత: మంచి సీటింగ్ సౌకర్యం
చార్జి: రూ.55, పిల్లకు రూ.35.



భగీరథి

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 150
వినియోగం: శని, ఆదివారాలు తిరిగే ఈ బోటులో బుద్ధవిగ్రహం వద్దకు వెళ్లి రావొచ్చు. సెలవు రోజులు, పర్యాటకులు రద్దీగా ఉన్నప్పుడు ఉపయోగిస్తారు.
ప్రత్యేకత: ఒక్కొక్కరికి ఒక్కొక్క సీటింగ్
చార్జి: రూ.55, పిల్లలకు రూ.35.



పాన్‌టూన్

మెకనైజ్డ్ బోటు

సీటింగ్: 80
వినియోగం: బుద్ధవిగ్రహం వద్దకు వెళ్లి రావొచ్చు.
ప్రత్యేకత: ఒక్కొక్కరికి సెపరేట్ సీటు ఉంటుంది. పార్టీలకు కూడా ఉపయోగించుకోవచ్చు. పార్టీలకు రూ.6 వేలు అద్దె తీసుకుంటారు.
టికెట్ చార్జి: రూ.55.





డీలక్స్ బోట్లు

మొత్తం 3

ఒక్కోదానిలో సీటింగ్: 12
చార్జి: రూ.700
సమయం: ప్రతి 15 నిమిషాలకు ఒకట్రిప్పు. దీనికి టైమింగ్ లేదు. స్నేహితులు, కుటుంబాలు కలిసి పార్టీలకు ఉపయోగించుకొవచ్చు. గంటలకు రూ.4 వేలు, రెండు గంటలకు రూ.6 వేలు చార్జి చేస్తారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 వరకు అందుబాటులో ఉంటాయి.

పర్యాటకులు ఏమంటున్నారు..

- బుకింగ్ సెంటర్ ఒక్కటే ఉండడంతో శని, ఆదివారాల్లో టికెట్లకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుంది.
- అడ్వెంచర్ స్పోర్ట్స్, రాక్ క్లైంబింగ్, రివర్ క్రాస్‌సింగ్, జిప్‌ప్లే, రోప్‌వే, సస్పెన్షన్ బిడ్జ్‌లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.
- ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్డు, లవ్ హైదరాబాద్, సంజీవయ్య పార్కు, స్నో-వరల్డ్, పీపుల్స్‌ప్లాజాల్లో మరిన్ని పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వాటన్నింటినీ ఒక సర్కిల్‌లోకి తీసుకొచ్చి అభివృద్ధి చేయాలి.



భాగమతి

క్రూయిజ్ బోటు

సీటింగ్: 80
వినియోగం: వివిధ రకాల విందు వినోదాలకు, సరదాలకి..
ప్రత్యేకత: ఏసీ రెస్టారెంట్, ఏసీ డైనింగ్ హాల్. మ్యూజిక్ సిస్టమ్
బోటు అద్దె: రాత్రి 9 నుంచి 11 గంటల వరకు రూ.10 వేలు.
- ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు, ప్రతి రెండు గంటలకు రూ.6 వేలు. అదనపు సమయం తీసుకుటే ప్రతి గంటలకు రూ.2500 చెల్లించాలి.
- (ఉదయం.. సాయంత్రం సమయంలో సాధారణ టికెట్‌తో దీంట్లో షికారు చేయవచ్చు. ఒక్కొక్కరికి రూ.100 చెల్లించాలి. పిల్లలకు రూ.70. దాదాపు 40 నిమిషాలు సాగర్ అందాలను తిలకించి రావొచ్చు)



రూ.కోటిన్నరతో కొత్త బోట్లు



టీఎస్‌టీడీసీకి లుంబినీ పార్కు బోటింగ్ పాయింట్ మంచి పేరు తెస్తోంది. కోటిన్నరతో 150 మంది కూర్చొనే రెండు బోట్లు త్వరలో వస్తాయి. నవరంబర్‌లో వీటిని ప్రవేశపెడతాం. హుస్సేన్ సాగర్ చుట్టూ మోనోరైలు కూడా తీసుకొస్తాం.
- పేర్వారం రాములు, టీఎస్‌టీడీసీ చైర్మన్

ఆదాయం బాగుంది..



హుస్సేన్‌సాగర్‌లో బోటింగ్‌కు అనూహ్య స్పందన వస్తోంది. మే నెలోనే రూ.కోటి ఆదాయం వచ్చింది. ఈ ఏడాది జనవరి 1న రూ. 6.8 లక్షల ఆదాయం వచ్చింది. మంచి ఆదాయం సెంటర్‌గా దీన్ని గుర్తించాం.
- మనోహర్, ఈడీ, టీఎస్‌టీడీసీ

పెరుగుతున్న విదేశీయులు



ఏటికేడాదీ విదేశీ పర్యాటకులు పెరుగుతున్నారు. బుద్ధుని చుట్టూ బోటింగ్ రౌండ్స్‌ను ఎంజయ్ చేస్తున్నారు. ఈ మధ్య జాతీయ జెండాను చూడ్డం ప్రత్యేక అనుభూతిగా మారింది.
- సత్యనారాయణ, బోటు డ్రైవర్

అంకితభావం గల సిబ్బంది



హుస్సేన్ సాగర్ బోటింగ్ పాయింట్‌లో 56 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. సెలవు దినాల్లో పర్యాటకులు ఎక్కువగా ఉంటారు. ఆ సమయంలో మా సెలవులు రద్దు చేసుకొని పనిచేస్తాం. డ్రైవర్లకు 15 ఏళ్ల అనుభవం ఉంది. 17 మంది డ్రైవర్లు బోట్లను నడుపుతారు.
- వై. రాజలింగం, అసిస్టెంట్ మేనేజర్

బోటింగ్ వేళలు..

ఉదయం 9 నుంచి
రాత్రి 9 గంటల వరకు
డైరెక్ట్‌గా బుకింగ్ కోసం..
హుస్సేన్‌సాగర్ బోటింగ్ యూనిట్ అసిస్టెంట్ మేనేజర్లను 9666677535, 9948391752 నెంబర్లలో సంప్రదించవచ్చు.



సర్వ్‌నీడి అనాథాశ్రమంలోని పిల్లలతో విజయ్

ఆ విలువలే నడిపిస్తున్నాయ్..

విజయ్ దేవరకొండ

'అర్జున్ రెడ్డి'.. సిటీలో ఎక్కడ చూసినా ఇప్పుడు ఇదే చర్చ. ఒక్క పోస్టర్‌తో సినీ హీట్‌ను పెంచేసింది. 'పెళ్లిచూపులు' చిత్రంలో క్యూట్ లుక్‌తో ఆకట్టుకున్న విజయ్ దేవరకొండ.. షార్ట్ టెంపర్ మెడికో 'అర్జున్ రెడ్డి'గా కనిపించనున్నాడు. కానీ రియల్ లైఫ్‌లో మాత్రం తాను కంప్లీట్ బీయింగ్ హ్యూమన్ అంటున్నాడు. మంగళవారం సికింద్రాబాద్‌లోని 'సర్వ్ నీడి' అనాధాశ్రమానికి వచ్చి.. అక్కడి పిల్లలతో సరదాగా ఆటలాడుతూ తన చిన్నప్పటి జ్ఞాపకాలను 'సాక్షి'తో పంచుకున్నాడు. ఆ వివరాలు విజయ్ మాటల్లోనే.. - సాక్షి, సిటీబ్యూరో

'నేను చిన్నప్పటి నుంచి కార్పొరేట్ స్కూల్‌లో చదివాను. అక్కడ ఓ పద్ధతైన క్రమశిక్షణ అలవాటు చేశారు. అంతేకాదు.. స్టూడెంట్స్ అందరినీ అప్పుడప్పుడు అనాధాశ్రమాలకు, ఓల్డేజ్ హోమ్స్‌కు తీసుకెళ్లి అక్కడి పరిస్థితులు చెప్పేవారు. వారు అక్కడ ఎందుకున్నారో వివరించేవారు. మానవ విలువలు గొప్పదనాన్ని అక్కడే నేర్చుకున్నాను.

అవయవ దానం చేశా..

చిన్నప్పుడు నేర్చుకున్న విలువలు ఇప్పటికీ నన్ను నడిపిస్తున్నాయి. నేను నా కళ్లను, అవయవాలను కూడా దానంగా రాసిచ్చాను. నాకు సాధారణ జీవన విధానం గడపడమంటే చాలా ఇష్టం. ప్రస్తుతం నన్ను ఏదో అసంతృప్తి వెంటాడుతోంది. అందుకే షూటింగ్ లేని రోజు ఇలా ఈ ఆర్ఫన్ హోమ్ పిల్లలతో గడిపేందుకు వచ్చాను. ఇక్కడి పరిస్థితులు నాకు బాగా నచ్చాయి. సర్వ్ నీడి ఆర్ఫన్ హోమ్‌నే ఎందుకు ఎంచుకున్నానంటే కొన్ని నెలలుగా నేను ఫేస్‌బుక్‌లో 'ఎవ్రీడే అన్నదాత' ప్రాజెక్ట్ గురించి చూస్తున్నాను. ప్రతిరోజు వందల మందికి అన్నదానం చేయడం ఆశ్చర్యమనిపించింది. వృద్ధులకు, మెంటల్లీ చాలెంజ్డ్ హోమ్స్, బెగ్గర్స్‌కు మంచి భోజనం పెట్టడం నాకు బాగా నచ్చింది.

ఈరోజు చాలా స్పెషల్


నాకు చిన్నతనం నుంచి ఆకలి అంటే ఏంటో తెలియకుండా పెరిగాను. ఈ అదృష్టాన్ని నా పేరెంట్స్ ద్వారా ఆ దేవుడు నాకిచ్చాడు. ఈ సంస్థ ఫౌండర్ గౌతమ్ కుమార్ చేస్తున్న పనులు చూసి చాల సంతోషం కలిగింది. చిన్న పిల్లలు, అనాధలు.. అందులోనూ ఆకలి విలువ తెలిసి, ప్రేమ, ఆప్యాయతలను కోసం చూసే పిల్లలంటే నాకు ఏదో తెలియని ఫీలింగ్. అది కూడా ఒక కారణమేమో ఈ రోజు ఇలా ఈ స్పెషల్ హోమ్ పిల్లలతో కలిసి భోజనం చేయడం. ఇక్కడ గడిపిన కొద్దిసేపు కొత్త అనుభూతినిచ్చాయి. ఎప్పుడూ మేకప్, ప్యాకప్‌తో బిజీగా ఉండే నాకు ఈరోజు చాలా స్పెషల్. సమయం దొరికినప్పుడల్లా ఇలాంటి హోమ్స్‌కి వచ్చి రియల్ హ్యాపీనెస్ పొందుతా' అంటూ ముంగించాడు.

ఒక్కడితో మొదలై..

యువతగా ఉన్నప్పుడే సమాజానికి మనవంతుగా ఎంతోకొంత సేవ చేయాలి. నా ఒక్కడితో మొదలైన 'సర్వ్‌నీడి' అనాధాశ్రమానికి ప్రస్తుతం మన నగరం నుంచే కాకుండా, అమెరికా, ఆస్ట్రేలియా వంటి ఇతర దేశాల నుంచి కూడా స్పాన్సర్స్ ఉన్నారు.
- గౌతమ్, సర్వ్ నీడి ఫౌండర్



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి





భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్‌ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్డీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❐ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❐ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❐ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❐ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❐ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❐ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❐ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❐ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..



చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..



కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

“ *ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.*

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్‌ఆర్‌ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎంసీలకు చేరింది.



“ *నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.*

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

పిల్లలకు వ్యాక్సిన్ తప్పనిసరి

డాక్టర్ గణేష్‌రావు



ముద్దెంగూడ హెల్త్ సెంటర్‌ను సందర్శించిన డాక్టర్ గణేష్‌రావు

షాబాద్: మీజిల్స్, రుబెల్లా టీకాను పిల్లలకు తప్పకుండా వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ గణేష్‌రావు పేర్కొన్నారు. మండలంలోని ముద్దెంగూడ హెల్త్ సెంటర్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ అధికారి కృష్ణ, షాబాద్ డాక్టర్ స్రవంతి, ముద్దెంగూడ సర్పంచ్ లావణ్య, వైద్య సిబ్బంది రజాక్, గోపాల్, రాజకుమారి, అమ్తుల్ అజీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న జగన్‌మోహన్‌గుప్త

షాబాద్: షాబాద్ మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు టీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌గుప్త, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూభ వనంలో ఎన్నికల పరిశీలకులు వీర మల్లేష్, వెంకటరమణల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు అంజయ్య, అధ్యక్షుడు బందయ్య, ప్రధాన కార్యదర్శి సీహెచ్ లక్ష్మయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో పీఆర్‌టీయూ మాజీ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, ఎల్ నర్సింలు, పెంటయ్య, భాస్కర్, నాగేష్, జంగయ్య, రవిందర్ తదితరులున్నారు.

బ్యాంకుల సమ్మెతో ఇబ్బందులు

శంకర్‌పల్లి: బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరించడం, ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా బ్యాంకింగ్ యూనియన్లు సమ్మెకు పిలుపు నివ్వడంతో మంగళవారం శంకర్‌పల్లిలో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

Zone Guide

ఓపెన్‌స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

శంకర్‌పల్లి: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పెంచడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, ఉపాధ్యాయుడు రవి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మంగళవారం మాట్లాడుతూ వచ్చే నెల సెప్టెంబర్ 4 వరకు గడువు ఉందన్నారు. ఆసక్తి ఉన్న వారు, వివిధ కారణాలతో మధ్యలో మానేసినవారు దర ఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 70134 53162ను సంప్రదించాలని కోరారు.

ట్రాన్స్‌కో..జర దేఖో

షాబాద్: షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తీగ అల్లుకుంది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని సందర్భాల్లో మంటలు కూడ వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర వుతాయని వాపోతున్నారు విద్యుత్ అధికారులకు పలుమార్లు తెలియజేసిన స్పందించడ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఈ తీగను తొలగిస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.



రుద్రారం: ట్రాన్స్‌ఫార్మర్‌కు అల్లుకున్న తీగ

ఏడోరోజుకు చేరిన డాక్ సేవక్‌ల సమ్మె

మొయినాబాద్: తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ డాక్ సేవక్‌లు చేస్తున్న నిరవదిక సమ్మె కొనసాగుతోంది. మంగళవారం ఏడోరోజు మండల కేంద్రంలోని పోస్టాఫీసు వద్ద విధులు బహిష్కరించి భైఠాయించారు. ఈ సందర్భంగా అంగడి బజార్‌లో చెత్త ఊడ్చి నిరసన తెలిపారు. అనంతరం ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ తమ డిమాండ్‌లను ప్రభుత్వం అంగీకరించి అమలుపరిచే వరకు ఉద్యమం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో



చెత్త ఎత్తివేస్తూ నిరసన తెలుపుతున్న డాక్ సేవక్‌లు

డాక్ సేవక్‌లు శంకర్, రాములు, చంద్రశేఖర్, మహిపాల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రసన్నకుమారి, ప్రశాంతి, హరికష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

షాబాద్: పేద విద్యార్థుల చదువులకు దాతలు ముందుకు వచ్చి చేయూతనందించాలని వాసవి వనిత క్లబ్ డిస్టిక్ గవర్నర్ వంకమామిడి రాజేందర్‌గుప్త, డిప్యూటీ గవర్నర్ బానూరు నర్సింలుగుప్త పేర్కొన్నారు. మండలంలోని ముద్దెంగూడ, శిశుమందిర్ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ బుక్కులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో కొంత పేద విద్యార్థులకు దానం చేయాలని కోరారు. విద్యార్థులు పోటీతత్వంతో ముందుకు సాగాలని సూచించారు. మీ గ్రామాల్లోని పేద ప్రజలకు ఎలాంటి సమస్యలున్న తమవంతు సహాయం చేస్తామన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు పూర్ణచందర్‌రావు, బాల మనోహర్‌గుప్త, జోన్ చైర్మన్ పాపిశెట్టి సాయిరాం ప్రసాద్‌గుప్త, అధ్యక్షులు ఈపూరి వెకటరమణగుప్త, దండు ధనలక్ష్మి, కృష్ణ, సుగుణ, శంకుంతల, సువర్ణ, మంజుల, రాంచంద్రయ్య, రాజు, రఘు, సుబ్బలక్ష్మి, ప్రసన్న, బుచ్చమ్మ, లక్ష్మి, రాజేష్‌గుప్త తదితరులున్నారు.



శిశుమందిర్ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న వాసవి వనిత సభ్యులు

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆర్డీఓ వెంకటేశ్వర్లు

శంకర్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా అధికారులు కలిసికట్టుగా పని చేయాలని మండల ప్రత్యేక అధికారి, చేవెళ్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో మంగళవారం ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే నెలలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ రాధ, అధికారులు జయశంకర్, అక్బర్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పొద్దుటూర్ మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకట్‌రెడ్డి కోరారు. పొద్దుటూర్ గ్రామంలో మెహిదీపట్నంలోని ప్రియాంక డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిక్షణ శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ప్రియాంక డిగ్రీ కళశాల ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఇన్‌చార్జ్ రేణుగిరిధర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు సమాజానికి ఉపయోగకరమైన పనులు చేపట్టవచ్చన్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, ఉప సర్పంచ్ బండ నర్సింహ, మల్లేష్, లింగారెడ్డి, పంచాయతి కార్యదర్శి నరహరి తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న మెహిదీపట్నం ప్రియాంక డిగ్రీ కళాశాల విద్యార్థులు

వినతి

శంకర్‌పల్లి: జనవాడ గ్రామంలో ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని తిరిగి స్వాధీనం చేసుకోవాలని జనవాడ గ్రామ శ్రీ అయ్యప్ప సేవా సమితి సభ్యులు కుమార్, హరీష్‌చారి, ఎట్టయ్య, యాదయ్య, మహిపాల్, రంగయ్య మంగళవారం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ శివారులో ఉన్న సర్వేనంబర్ 283లో 14 ఎకరాల 38 గుంటల ప్రభుత్వ భూమి ఉందని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు వాటిని అక్రమించుకున్నారన్నారు. ప్రభుత్వ భూమిలో ఉన్న ఫిరంగి కాల్వను సైతం అక్రమార్కులు కబ్జాచేయడంతో పాటు తమ పట్టా భూమి మాదిరిగా చుట్టూ కంచేవేశారన్నారు. గ్రామంలో ఉన్న కొంత మంది రాజకీయ నాయకులు కూడ సహకరించారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

ఇంటర్వ్యూ

సయ్యద్ అక్బర్

అంశం: పాఠశాలలు

విద్యాధికారి, శంకర్‌పల్లి



ప్రశ్న: పదోతరగతి విద్యార్థులకు బోధన ఎలా అందిస్తున్నారు?

జవాబు: గతేడాది ప్రభుత్వ పాఠశాలల్లో 65శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 100శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికతో ముందుకెళ్తున్నాం.

ప్రశ్న: ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని గ్రామాల్లో తల్లిదండ్రులు కొంత మంది అంటున్నారు. వాటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జవాబు: సమయ పాలన పాటించడం లేదని ఫిర్యాదులు అందాయి. సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: మధ్యాహ్న భోజన పథకంలో నాసిరకంగా భోజనం అందించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి విద్యార్థికి పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించాలి. నిర్లక్ష్యంగా వ్యహరించే వంట ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: హరితహారం కింద ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని మొక్కలు నాటారు?

జవాబు: ప్రభుత్వ పాఠశాలల్లో 14475 మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేయడం జరుగుతుంది.

- శంకర్‌పల్లి:

వాల్‌పోస్టర్ విడుదల

మొయినాబాద్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని(సీపీఎస్) రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం నిర్వహిస్తామని, నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు ఆంజనేయులు, గాలయ్య పిలుపునిచ్చారు. మండల వనరుల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ నాగయ్య చేతులమీదుగా పెన్షన్ విద్రోహదినం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. దీంతో వారికి ఉద్యోగ, ఆర్థిక భద్రత లేకుండా పోయిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సత్యనారాయణగౌడ్, సుధాకర్, రామలింగం, లక్ష్మణ్, జనార్ధనాచారి, రవి, సునీల్ బాషా, రామచంద్రయ్య, సురధీర్, మహేందర్, రాము, హనుమంతు, బాలాజీ, వినోద్, గోపాల్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
రంగారెడ్డి | బుధవారం|
ఆగస్టు | 23 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
→ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
→ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలచ్పాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నది తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుథియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం లోని 'శిహవా' ప్రాంతంలో జన్మిస్తోంది

